నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
బుధవారం | 29 మే 2024 | www.navatelangana.com

ప్రజల పక్షాన నిలిచిన కవి సురవరం



నవ తెలంగాణ - సిద్దిపేట

తెలంగాణ భాష, సంస్కృతి వికాసానికి కృషి చేసిన మహనీయులు సురవరం ప్రతాపరెడ్డి అని జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు ఎన్నవెల్లి రాజమౌళి అన్నారు. తెలంగాణ వైతాళికులు సురవరం ప్రతాపరెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రిక సంపాదకులుగా, రచయితగా, ఉద్యమకారులుగా, బహుముఖంగా ప్రజల పక్షాన నిలిచిన మహనీయుడు సురవరం ప్రతాపరెడ్డి అని అన్నారు. బాల సాహితీవేత్త ఉండ్రాళ్ళ రాజేశం మాట్లాడుతూ 354 మంది తెలంగాణ కవుల పరిచయంతో గోలకొండ కవితా సంచిక ప్రచురించి చరిత్రలో నిలిచిపోయిన సురవరం ఆదర్శప్రాయులన్నారు. బహుభాషలో పట్టున్న సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణ సాహిత్యానికి ఎనలేని కీర్తి తెచ్చి పెట్టాడన్నారు. ఈ కార్యక్రమంలో కవులు వరుకోలు లక్ష్మయ్య, బస్వ రాజ్ కుమార్, కోణం పర్శరాములు, మిట్టపల్లి పరశు రాములు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఏసీబీ అధికారుల సోదాలు

నవ తెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని రవాణా శాఖ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. సంగారెడ్డికి చెందిన అధికారులు సోదాలు నిర్వహించినట్లు సమాచారం. రవాణా శాఖ కార్యాలయంలో ముఖ్యమైన ఫైల్స్‌ను, కంప్యూటర్‌లో పొందుపరచిన సమాచారంను పరిశీలించినట్లు తెలుస్తుంది. సుమారు 15 మంది వరకు ఏసీబీ అధికారులు సోదాల్లో పాల్గొన్నట్లు సమాచారం.



అంతర్ రాష్ట్ర డీజిల్ దొంగల అరెస్టు

310 లీటర్ల డీజిల్, 22 వేల రుపాయల నగదు స్వాధీనం



నవ తెలంగాణ-కొండపాక

రాత్రి సమయంలో పెట్రోల్ బంకుల్లో ఆగి ఉన్న లారీల్లో నుంచి రోడ్డు పక్కన అగి ఉన్న లారీల నుంచి డీజిల్ ట్యాంకులు పగలగొట్టి డీజిల్ దొంగతనం చేస్తున్న నిందితులను మంగళవారం కుకునూర్ పల్లి పోలిసులు చాకచక్యంతో పట్టుకున్నారని గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి తెలిపారు. కుకునూర్ పల్లి పోలీస్ స్టేషన్‌లో మంగళవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల జనవరి 15 తేది నాడు ఆంధ్రప్రదేశ్ కి చెందిన గోపి తన లారిని మండలంలోని వెలికట్ట చౌరస్తా వద్ద గల పెట్రోల్ బంక్ వద్ద అపి నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు డీజిల్ ట్యాంక్ పగలగొట్టి అందులోని 300 లీటర్ల దొంగలించుకపోయారని కుకునూర్ పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసుకోని ప్రత్యేక టీం ఏర్పాటు చేసి పోరిశోదన ప్రారంభించారు. మంగళవారం 28-05-2024 నాడు మండలంలోని రాజీవ్ రహదారిపై వెలికట్ట చౌరస్తా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానం వచ్చి నిందితులను పట్టుకొని విచారించగా డిజీల్ దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నారు. నిందితులు అన్వర్ , హనీఫ్ ఖాన్ , రోషన్ జాతవ్, ముఖేష్ వర్మ బీరం సింగ్ వర్మ లని పట్టుకొని విచారించగా వారి వద్ద నుంచి 310 లీటర్ల డీజిల్ , 22 వేల నగదును బోలేరో, డిసిఎంని స్వాధీనం చేసుకోవడం జరిగిందని వారిని జ్యూడిషియల్ రిమాండ్‌కి పంపిస్తామని తెలిపారు. నిందితులలో ఒకరు పరారిలో ఉన్నాడని అతడిని కూడ పట్టుకుంటామని తెలిపారు. వీరిపై జగదేవ్‌పూర్, తూప్రాన్, చౌటుప్పల్, ఇబ్రహీంపట్నం పోలిస్ స్టేషన్‌లలో కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో కీలక పాత్ర వహించిన సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో తోగుట సిఐ లతీఫ్, కుకునూర్ పల్లి ఎస్ ఐ పి శ్రీనివాస్ , పోలీస్ సిబ్బంది రమేష్, రాజు , క్రైం పార్టీ సిబ్బంది తదితరులు ఉన్నారు

51

30 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్న టాస్కోర్స్ పోలీసులు




నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ట్రాలీ ఆటోలో 30 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని వెంబడించి సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గిరిపల్లి శివారులో ఈ వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీసులు మాట్లాడుతూ ట్రాలీ ఆటోలో ప్రభుత్వ రేషన్ బియ్యం 30 క్వింటాళ్ల అక్రమంగా రవాణా చేస్తున్నారని సమాచారం అందుకున్నామన్నారు. గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గిరిపల్లి, గ్రామ శివారులో మాడోత్ రాజేందర్, బుక్య శ్రీకాంత్, ఈ బియ్యాన్ని తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఇరువురు పుట్టగూడెం గ్రామం రాజుపేట మండలం, భువనగిరి యాదాద్రి జిల్లా వ్యక్తులుగా నిర్ధారణ చేశామన్నారు. వీరు గజ్వేల్ మండలం చుట్టుపక్కల గ్రామాలలో తక్కువ రేటుకు రేషన్ బియ్యం కొనుక్కొని ఎక్కువ రేటుకు అమ్ముదామని వెళ్ళుచున్నారన్నారు. నమ్మదగిన సమాచారం రాగా పోలీస్ అధికారులు, గజ్వేల్ పోలీసులు పట్టుకున్నారన్నారు. అనంతరం గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారన్నారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గ్రామాలలో,పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట వాడినట్లయితే సమాచారం అందించాలన్నారు. ఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

బ్లాస్టింగులతో భయానందోళనలో కార్మికులు

జాగ్రత్తలు తీసుకోకుండా పట్ట పగలే బ్లాస్టింగులు



నవతెలంగాణ-మర్కుక్

పట్ట పగలే తగు జాగ్రత్తలు తీసుకోకుండా జోడాస్ కంపనీ యాజమాన్యం బ్లాస్టింగ్ చేయడం అపాలని సీజన్స్ బయోలాజికల్స్ కంపనీ, లైఫ్ స్పాన్ కంపనీ ఉద్యోగులు, కార్మికులు కోరారు. మంగళవారం వారు మాట్లాడుతూ జోడాస్ కంపనీ యాజమాన్యం నిర్మాణాల కోసం బ్లాస్టింగ్‌ను విచలవిడిగా చేపడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. లైఫ్ స్పాన్ కంపనీ సెక్యూరిటీ రూం, గేటుకు అతికించిన గ్రానైట్ బ్లాస్టింగ్‌లకు కింద పడిపోయాయి. పక్కనే ఉన్న సీజన్స్ బయోలాజికల్స్ కంపనీకి పెట్టిన గ్లాసెస్ ధ్వంసమయ్యాయి.ఏదేమైనా సంబంధిత అధికారులు, జోడాస్ కంపనీ యాజమాన్యం స్పందించి బ్లాస్టింగ్‌లను అపాలని, సదరు కంపనీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై జోడాస్ కంపనీ జనరల్ మేనేజర్ ఎస్.బి.క్రిష్ణచారిని 'నవతెలంగాణ' వివరణ కోరాగా ఆ సమయంలో తాను సెలవులో వున్నానని సదరు కాంట్రాక్టరుకు తెలుసని మాట దాట వేశాడు.

సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-జహీరాబాద్ : భారత కార్మికోద్యమ చరిత్రలో సీఐటీయూ ఆవిర్భావం ఒక మైలురాయి అని.. కార్మికుల హక్కులు, చట్టాల రక్షణకు సమస్యల పరిష్కారానికి దేశవ్యాప్తంగా ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తూ ఐక్య ఉద్యమాలు నిర్మిస్తున్న ట్రేడ్ యూనియన్ సీఐటీయూ అని.. ఇంత ఘన చరిత్ర కలిగిన సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం మే 30న ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ పిలుపునిచ్చారు. శ్రామిక్ భవన్‌లో మంగళవారం జరిగిన పిరామిల్ సీఐటీయూ యూనియన్ సమావేశంలో మహిపాల్ మాట్లాడుతూ.. నిత్యం కార్మికుల సమస్యలపై పోరాడుతూ కార్మిక చట్టాల పరిరక్షణ, ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తున్న సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటుందని, ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరపాలన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని పరిశ్రమలు యూనియన్ల అడ్డాల కేంద్రాల్లో, మండల కేంద్రాల్లో సీఐటీయూ జెండాను ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యలపై భవిష్యత్తులో సీఐటీయూ మరిన్ని ఉద్యమాలు, పోరాటాలు, ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. సీఐటీయూ కార్యకర్తలు, నాయకులు కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలకు పోరాటాలు నిర్వహించేందుకు ముందు ఉండాలని కోరారు. ఈ సమావేశంలో పిరామిల్ సిఐటియూ ప్రధాన కార్యదర్శి నర్సయ్య, నాయకులు ప్రభు సూర్యకాంత్ బస్వరాజు, సంజీవ్‌రెడ్డి, నిజాం, అజీమ్, బాగన్న పాల్గొన్నారు.



విద్యా శాఖలో... ఇంచార్జీల పాలన



- పాఠశాలల పర్యవేక్షణ గాలికి
- డిప్యూటీ డీఈఓల్లేరు...ఎంఈఓలంతా ఇంచార్జీలే
- ఒక్కొక్కరికి 8 మండలాల బాధ్యతలు
- ఎఫ్ఆర్‌సీ యాప్‌కు సాంకేతిక సమస్యలతో సమయం వృధా
- ఖాళీల్ని భర్తి చేయడమే పరిష్కారం:టీఎస్‌యూటీఎఫ్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మీ మెదక్ జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో ఆశించిన మెరుగుదల కనిపించట్లేదు. పైగా ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచే విద్యా బోధనలో మెరుగైన పద్దతుల్ని అనుసరించడమే కాకుండా నిరంతర పర్యవేక్షణ అవసరం. తద్వారా ఉన్నత పాఠశాల స్థాయిలో విద్యార్థులు ఉన్నత ప్రమాణాలతో ఉత్తీర్ణత సాధించేందుకు వీలుంటది. సంగారెడ్డి జిల్లాలో 1239 ప్రభుత్వ పాఠశాలలుండగా వీటిల్లో ప్రాథమిక పాఠశాలలు 646, ప్రాథమికోన్నత పాఠశాలలు 199, ఉన్నత పాఠశాలలు 209, ఎయిడెడ్ మరికొన్ని ఇతర పాఠశాలున్నాయి. సిద్దిపేట జిల్లాలో 976 పాఠశాలలుండగా వీటిల్లో 636 ప్రాథమిక, 113 ప్రాథమికోన్నత, 227 ఉన్నత పాఠశాలలున్నాయి. మెదక్ జిల్లాలో 1062 ప్రాఠశాలలున్నాయి. వీటిల్లో 637 ప్రాథమిక, 183 ప్రాథమికోన్నత, 242 ఉన్నత పాఠశాలలున్నాయి. మూడు జిల్లాల్లో కలిపి 3277 ప్రభుత్వ పాఠశాలుండగా వీటిల్లో 24 వేల వరకు ఉపాధ్యాయులు పని చేస్తున్నారు.

ఇంచార్జీల పాలనతో పర్యవేక్షణ గాలికి

విద్యా శాఖలో నిరంతర పర్యవేక్షణ చేయాల్సిన కీలక పోస్టులన్నీ ఖాళీగా ఉండడంతో ఇంచార్జీల పానల కొనసాగుతుంది. కొన్నేళ్లుగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ ఆగిపోయింది. మండల స్థాయిలో పని చేయాల్సిన మండల విద్యాధికారి (ఎంఈఓ) పోస్టుల భర్తీ కూడా ఆగిపోయింది. రిటైర్‌మెంట్స్ తప్ప నియామకాలు చేయకపోవడంతో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఎంఈఓ పోస్టులన్నీ ఖాళీగానే ఉన్నాయి. సిద్దిపేట జిల్లాల్లో 8 మండలాలకు ఒక ఇంచార్జీ ఎంఈఓ ఉన్నారు. మెదక్‌లో కూడా ఆరేడు మండలాలకు ఒకరు, సంగారెడ్డిలో ఒక్కొక్కరికి ఆరు ఎనిమిది మండలాల బాధ్యతలిచ్చారు. ఆరేడు మండలాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు, విద్యా బోధన, అడాకమిక్ క్యాలెండర్ అమలు, మధ్యాహ్న భోజన పథకం, పాఠ్యపుస్తకాలు, దుస్తుల పంపిణీ, యూనిట్స్, వార్షిక పరీక్షల నిర్వహణ, ఉత్తమ ఫలితాల కోసం ప్రత్యేక తరగతుల నిర్వహణ, పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్ల వసతి, ప్రయోగశాలలు, గ్రంథాలయాల నిర్వహణ, క్రీడల ఇలా అనేక విషయాల్ని నిరంతరం పర్యవేక్షించాలి. అందు కోసం మండల స్థాయిలో ఒక విద్యా అధికారి అదే పనిగా విధులు నిర్వహించాలి. కానీ..! రెగ్యులర్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో ఉన్న వాళ్లల్లో సీనియర్ ప్రధానోపాధ్యాయుల్ని ఇంచార్జీ విద్యాధికారులుగా నియమించారు. దీంతో ఆయా పాఠశాలల్ని సక్రమంగా నిర్వహించే బాధ్యతలు చూడాల్సిన హెచ్‌ఎంలకు ఎంఈఓగా ఇంచార్జీ ఇవ్వడంతో పాఠశాలల పర్యవేక్షణ కోసం మరోకర్ని ఇంచార్జీ హెచ్‌ఎంలుగా నియమించారు. ఇలా పాఠశాల, మండల, జిల్లా స్థాయిలోనూ పర్యవేక్షణలో ఇంచార్జీలే ఉండడం వల్ల ఏ పని సరిగ్గా చేయలేకపోతున్నారు. పైగా మన ఊరు-మన బడి పనుల్ని సైతం పర్యవేక్షించే పరిస్థితిలేక ఎక్కడా వంద శాతం పనులు పూర్తవ్వలేదు. మధ్యాహ్న భోజన బిల్లులు చేయడం, సమావేశాలకు హాజరుకావడం తప్ప ఇంచార్జీలు మరో పని చేయలేని పరిస్థితి ఉంది.

> విద్యా శాఖలో పోస్టులన్నీ ఖాళీలుగా ఉండడంతో పర్యవేక్షణ గాలికొదిలేసినట్లైంది. ఇంచార్జీల పాలన సాగుతోంది. ఒక్కొక్కరికి ఏడెనిమిది మండలాల బాధ్యతలు కట్టబెట్టడంతో ఏ పని సరిగ్గా చేయలేకపోతున్నారు. బిల్లులు, సమావేశాలతోనే సరిపోతుంది. డిప్యూటీ డీఈఓలు, ఎంఈఓ పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయి. ఏళ్ల తరబడిగా భర్తీకి నోచుకోకపోవడంతో సీనియర్ హెచ్‌ఎంలను ఇంచార్జీ ఎంఈఓలుగా నియమించి చేతులు దులుపుకున్నారు. ఫలితంగా పాఠశాలల పర్యవేక్షణ లేక విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు సైతం అస్తవ్యస్తంగా మారింది. పైగా పుండు ఒక చోట ఉంటే మందోచోట రాసినట్లుగా పర్యవేక్షించాల్సిన అధికారుల్ని నియమించకుండా ఉపాధ్యాయుల హాజరు కోసం బయోమెట్రిక్, ఎఫ్ఆర్‌సీ పద్దతులు తెస్తున్నారు. సాంకేతిక సమస్యల వల్ల సమయం వృదా కావడం తప్ప ఫలితంలేదనే చెప్పాలి. డిప్యూటీ డీఈఓ, ఎంఈఓ పోస్టుల్ని భర్తీ చేయడంతో పాటు పదోన్నతుల ప్రక్రియను చేపట్టడమే శాశ్వత పరిష్కారమని టీఎస్‌యూటీఎఫ్, ఇతర ఉపాధ్యాయ సంఘాలు పేర్కొంటున్నాయి.

ఎఫ్ఆర్‌సీ వల్ల సమయం వృధా

ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరును పర్యవేక్షించేందుకు రెగ్యులర్ డిప్యూటీ డీఈఓ, ఎంఈఓలను నియమించకుండా ఉపాధ్యాయుల హాజరు కోసం ఎఫ్ఆర్‌సీ పద్దతి తీసుకొచ్చారు. బయోమెట్రిక్ పోయి ఉపాధ్యాయుల ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ పద్ధతిని అమలు చేస్తున్నారు. ఇందు కోసం డీఎఫ్‌సీ-ఎఫ్ఆర్‌సీ ప్రత్యేక యాప్‌ను రూపొందించారు. ప్రతి రోజూ ఉపాధ్యాయులు 9.30 గంటలలోగా బడికి వచ్చి సెల్‌పోన్‌లో డౌన్‌లోడ్ చేసుకున్న యాప్‌లో ముఖ గుర్తింపు ద్వారా హాజరు నమోదు చేసుకోవాలి. సాయంత్రం స్కూల్ నుంచి వెళ్లిపోయే సమయంలోనూ యాప్‌లోనే హాజరు నమోదు చేయాల్సి ఉంటది. ఇది మంచి పద్దతే అయినప్పటికీ రోజుకు రెండు సార్లు ఎఫ్ఆర్‌సీ హాజరు చేయాల్సి రావడంతో నెట్ సరిగ్గా ఉండక, సిగ్నల్ లేక ఆలస్యమవుతుంది. బిల్డింగ్ పైకెక్కి హాజరు నమోదు చేయాల్సి వస్తుంది. దీన్ని వల్ల మొదటి పీరియడ్ సగం, కొన్ని సార్లు 45 నిమిషాలు వృదా అవుతున్న పరిస్థితి ఉందని పలువురు ఉపాధ్యాయులు చెబుతున్నారు.

ఖాళీల్ని భర్తి చేయాలి: టీఎస్‌యూటీఎఫ్

విద్యా శాఖలో పర్యవేక్షణ పెరగాలంటే డిప్యూటీ డీఈఓ, ఎంఈఓ పోస్టుల్ని వెంటనే భర్తీ చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి, సంగారెడ్డి కార్యదర్శి సాయిలు అన్నారు. డిప్యూటీ డీఈఓల వ్యవస్థ ఉన్నప్పుడు డీఈఓ, మరో డిప్యూటీ డీఈఓలు కలిసి జిల్లా అంతటా పర్యవేక్షించేది. ఒక్కో విభాగం పనుల్ని ఒక్కొక్కరు చూసేది. ఆ వ్యవస్థ పోయాక అన్ని పనుల్నీ డీఈఓ ఒక్కరే చూడలేని పరిస్థితి ఉంది. మండల విద్యాధికారి పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల ఇంచార్జీలను పెట్టారు. దీంతో పర్యవేక్షణ అస్తవ్యస్థంగా మారింది. ప్రభుత్వం రెగ్యులర్ ఎంఈఓలను నియమించాలి. ఎఫ్ఆర్‌సీ మంచిదే అయినప్పటికీ సాంకేతిక సమస్యల వల్ల సమయం వృదా అవుతోంది. పర్యవేక్షణ పెరగాలంటే ఖాళీ పోస్టుల్ని భర్తీ చేయాలి.

కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

- లేబర్ కోడ్లను రద్దు చేయాలి
- కార్మిక చట్టాలను యదావిధిగా అమలు చేయాలి
- కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి
- సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం

నవతెలంగాణ-మెదక్

కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మిక చట్టాలను యదావిధిగా అమలు చేయాలని గత 9 నెలలుగా పెండింగ్లో ఉన్న గ్రామ పంచాయితీ, హాస్పిటల్ కార్మికుల వేతనాలు, మున్సిపల్ కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మెదక్ పట్టణంలోని కేవల్ కిషన్ భవన్లో సీపీఎం పార్టీ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు 3వ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కార్మికులు గత 100 సంవత్సరాలకు ముందే అనేక ఐక్య పోరాటాలు నిర్వహించి కార్మిక హక్కులను, చట్టాలను సాధించుకున్నారని తెలిపారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను అమలు చేయాల్సిన బీజేపీ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను అమలు చేసిందని మండిపడ్డారు. సమాజంలో కార్మికుడు ఉత్పత్తి చేస్తేనే సమాజం మనుగడ కొనసాగుతుందని కార్మికుడి శ్రమ ద్వారానే ఉత్పత్తి సాధ్యమౌతుందని, సమాజం కొనసాగుతుందని చెప్పారు. కార్మికులు సాధించుకున్న హక్కులలో కనీస వేతనం ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని 44 రకాలుగా ఉన్న చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చిందన్నారు. ప్రపంచమంతా కరోనా భయంలో ఉంటే దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాత్రం కార్మిక చట్టాలను మార్చే పనిలో ఉన్నట్లు తెలిపారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేసిందన్నారు. ప్రభుత్వ పథకాల్లో పని చేసే స్కీమ్ వర్కర్స్ అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులు, 2వ ఏఎన్ఎమ్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఐకేపీ వీఏఓలు వంటి కార్మికులకు గౌరవ వేతనం, పారితోషికాల పేరుతో శ్రమ దోపిడీ చేస్తూ ఎటువంటి చట్టాలు అమలు కాకుండా చేసిందన్నారు. గ్రామ పంచాయితీ కార్మికులు, మున్సిపల్ కార్మికులచే వెట్టి చాకిరి చేయిస్తూ వేతనాలు సకాలంలో చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేయడం ప్రభుత్వ దుర్మార్గపు చర్య అని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించే కార్మికులు, పారిశ్రామిక రంగంలో పని చేసే కార్మికులు కనీస వేతనాలు లేక అత్యధిక గంటలు పని చేసి చాలిచాలని జీతాలతో జీవితం గడుపుతున్నారన్నారు. 8 గంటల పని విధానం నుండి 12 గంటలకు పెంచి శ్రమ దోపిడీ చేస్తుందన్నారు. భారతదేశంలో ఉన్న కేరళ రాష్ట్రంలో కనీస వేతనం అమలు అవుతున్నదని తెలిపారు. కార్మిక చట్టాలను అమలు చేస్తున్నదన్నారు. వలస కార్మికుల పేర్లు నమోదు చేసుకొని వారికి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. మరి కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కార్మికులకు అండగా ఉండాల్సింది పోయి కార్మికులకు అన్యాయం చేస్తుందన్నారు. అంతిమంగా కార్మిక చట్టాలను కాపాడుకోవడం కోసం కార్మికులంతా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని, కార్మికులకు నష్టం కలిగించే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై పోరాడడానికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే నర్సమ్మ, కే.మల్లేశం, ఏ. మహేందర్, జిల్లా కమిటి సభ్యులు నాగరాజు, సంతోష్, బాగయ్యా, నాయకులు నరేందర్, అజయ్, దేవయ్య, సక్కుబాయి, నాగమణి, వసంత, అశోక్, ప్రవీణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



నూతన చట్టాలపై అవగాహన పరిజ్ఞానం పెంచుకోవాలి

- సిద్దిపేట సీపీ. డాక్టర్ బి. అనురాధ

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

జూలై 1 నుంచి అమలయ్యే నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పరిజ్ఞానం పెంచుకోవాలని సిద్దిపేట సీపీ. డాక్టర్ బి. అనురాధ అన్నారు. మంగళవారం సీపీ కార్యాలయంలో నూతన చట్టాలపై పోలీస్ అధికారులకు, సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కానిస్టేబుల్ నుంచి ఉన్నతాధికారుల వరకు విడతలవారీగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, నూతన చట్టాలపై పోలీసు సిబ్బంది సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని సూచించారు. దేశంలో నేర న్యాయ వ్యవస్థను పూర్తిగా మార్చేందుకు తీసుకోనున్న చర్యలలో భాగంగా, కొత్తగా రూపొందించిన మూడు చట్టాలు అమలులోకి రానున్న నేపథ్యంలో పలు కేసుల దర్యాప్తు, విచారణలో పాటించాల్సిన నూతన విధానాలపై సిబ్బందికి పూర్తి పరిజ్ఞానం ఉండాలన్నారు. రానున్న రోజుల్లో బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎలా స్వీకరించాలి, ఏఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలి, స్టేషన్ బెయిల్‌కు ఎవరు అర్హులు, చార్జీషీట్ ఎలా తయారు చేయాలి, నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు ఎలా వ్యవహరించాలి తదితర అంశాలపై కొత్త చట్టంలో మార్పులు చేర్పులు చేశారన్నారు. అనంతరం టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ జానకి రామ్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఐటీ సెల్ ఎస్ఐ నరేందర్ రెడ్డి, జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్‌లు నూతన చట్టాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, ఎస్ఐ విజయభాస్కర్ పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జిల్లాను కల్తీ రహిత విత్తనాల జిల్లాగా తీర్చిదిద్దాలి

రాబోయే 30 రోజులు చాలా కీలకం

జిల్లాను కల్తీ రహిత విత్తనాల జిల్లాగా తీర్చిదిద్దాలని, రాబోయే 30 రోజులు చాలా కీలకమని పోలీసు అధికారులు, అగ్రికల్చర్ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని సీపీ. డాక్టర్. అనురాధ అన్నారు. సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారులతో పాటు పోలీస్ స్టేషన్ల వారీగా ఏర్పాటు స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులు సిబ్బందితో సీపీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుకాణాల్లో, ఏజెంట్లు, మధ్యవర్తుల ముసుగులో కల్తీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, నకిలీ విత్తనాల విక్రయాలలో తరచూ కేసులు నమోదైతే పీడీ యాక్ట్ అమలు చేయాలని సూచించారు. అక్రమ రవాణా నియంత్రించేందుకు జిల్లా సరిహద్దులో నిఘా వ్యవస్థ పటిష్టం చేయాలని, నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేయాలని చూస్తే సహించభోమన్నారు. జిల్లాలో ఏ ఒక్క రైతుకు కూడా నకిలీ విత్తనాలతో మోసపోకుండా చూసే బాధ్యత వ్యవసాయ శాఖ, పోలీసు శాఖ అధికారులదే అని సూచించారు. విత్తనాలు, పురుగుల మందుల గోదాములు ఎక్కడెక్కడ ఉన్నాయో పూర్తి అవగాహన ఉండాలని, గోదాములపై నిఘా ఉంచాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, టాస్క్ ఫోర్స్ అధికారులు, స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులు, సిబ్బంది ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

బేగరి నర్సింలు హత్యపై సమగ్ర విచారణ జరపాలి

- 18 న దాడి జరిగితే నింధుతుల్ని పట్టుకోని పోలీసులు
- కుల దురంకారి పట్లోళ్ల దయానంద్, మరో 8 మందిని అరెస్టు చేయాలి
- నర్సింలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదోకోవాలి
- నిర్లక్షం వహిస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ డిమాండ్
- బాధిత కుటుంబానికి కేవీపీఎస్ బందం పరామర్శ

నవతెలంగాణ-కోహీర్

సంగారెడ్డి జిల్లాలోని కోహిర్ మండలం బడంపేట్ గ్రామంలో ఈ నెల 26న గ్రామంలోని అగ్రకుల పెత్తందార్లు దాడికి పాల్పడిన సంఘటనలో మరణించిన బేగరి నర్సింలు హత్యపై సమగ్ర విచారణ జరపాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు. మంగళవారం కేవీపీఎస్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి బృందం బడంపేట గ్రామాన్ని సందర్శించింది. బాధిత కుటుంబ సభ్యుల్ని కలిసి ఓదార్చి హత్య జరిగిన సంఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆత్మస్థైర్యంక కోల్పోకుండా ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ ఈ నెల 18న గ్రామ పెత్తందార్లు కలిసి మూకుమ్మడిగా బేగరి నర్సింలుపై పాల్పడ్డారని పేర్కొన్నారు. తీవ్ర గాయలపాలై హైదరాబాద్ ఉస్మానియాలో చికిత్స పొంది చనిపోయిన బేగరి నర్సిములు కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేసే వరకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం పోరాడుతుందన్నారు. బేగరి నర్సింహులు కుమారుడు ఈ నెల ఒకటవ తేదీన వేరే గ్రామానికి చెందిన ఒక అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకున్నాడని తెలిపారు. అతనిపై పోక్సో కేసు నమోదు చేయడం వల్ల ప్రస్తుతం జైల్లో ఉన్నాడని పేర్కొన్నారు. అగ్రకులపు అమ్మాయిని పెళ్లి చేసుకున్న దళితుడైన బేగరి నర్సింహులపై అదే గ్రామానికి చెందిన అగ్రకులస్తులు తక్కువ కులమైన మీరు మాకు సంబంధించిన అమ్మాయిలని తీసుకెళ్తారా అంటూ తిట్టి కొట్టి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగేళ్ల క్రితం గ్రామంలో అంబేద్కర్ జెండాను ఏర్పాటు చేసే క్రమంలో కూడా నర్సింలు పై గ్రామస్తులు దాడి చేసి పోలీస్ స్టేషన్‌కు అప్పగించడం జరిగిందన్నారు. ఇవన్నీ దష్టిలో ఉంచుకున్న అగ్రకులానికి చెందిన వ్యక్తులు ఈ నెల 18న రాత్రి సమయంలో ఇష్టానుసారంగా కొట్టి ఉరి చివరకు తీసుకెళ్లి కొట్టి పడేశారన్నారు. రక్తపు మడుగులో పడి ఉన్న నర్సిములును కుటుంబ సభ్యులు చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా దవాఖానలో చేర్పించగా చికిత్స పొందుతూ ఆదివారం చనిపోయాడరన్నారు. ఈ నెల 18 నర్సింహులుపై దాడి జరిగిందని అతని తండ్రి బేగరి రచయ్య పిర్యాదు చేసినా పోలీసులు నిందితులపై ఏలాంటి చేర్యలు తీసుకోక పోవటంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. బాధితులు పిర్యాదులో పేర్కొన్న 9 మందిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. నర్సిములు హత్య పై సమగ్ర విచారణ జరిపేందుకు ఉన్నతాధికారిని నియమించాలన్నారు. మతుని కుటుంబనికి రూ.25 లక్షల ఎక్స్గేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితుడైన నర్సింహులుకు సొంత ఇల్లు కూడా లేనందున ఇందిరమ్మ ఇల్లు, 3ఎకరాల భూమి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నింధితుల్ని వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా కేవీపీఎస్ ఆందోళనలు చేపడుతుందన్నారు. మతుని కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి పి. అశోక్, జిల్లా సహాయ కార్యదర్శి మహేష్, నాయకులు నరేష్, తుల్జారం శ్రీనివాస్, నాగేందర్, జైపాల్ గ్రామస్తులు పాల్గొన్నారు.



ప్రమాదవశాత్తు గోడ కూలి మహిళ మృతి

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

ప్రమాదవశాత్తు గోడ కూలి మహిళా మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. హవేలీ ఘనపూర్ ఎస్సై ఆనంద్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ముత్తాయి పల్లి గ్రామానికి చెందిన ఎరుకల సువర్ణ (35) మృతి చెందింది. ముత్తాయి పల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇంటి నిర్మాణ పనుల కోసం వెళ్ళింది. మృతురాలి కుమారుడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆనంద్ గౌడ్ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు.



నవతెలంగాణ
నమ్మకమైన తెలుగు దినపత్రిక
2
సంగారెడ్డి
మంగళవారం | 28 మే 2024 | www.navatelangana.com

దుర్గామాత ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని కిష్టాపూర్‌లో గల దుర్గ దేవి మాత ఆలయ ఆరో వార్షికోత్సవం సందర్భంగా జెడ్పీటీసీ నరసింహారెడ్డి సోమవారం ప్రత్యేకంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొని.. ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా సుఖసంతోషాలతో ఉండాలని.. సకాలంలో వర్షాలు కురిసి రైతులకు బాగా పంటలు పండిఆనందంగా ఉండాలని మొక్కుకున్నట్టు ఆయన చెప్పారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో అన్నప్రసాదలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు రామ్‌సింగ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ, పీఏసీఎస్ చైర్మెన్ కృష్ణ గౌడ్, పార్టీ గ్రామాధ్యక్షులు రాములు, విజయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- కొన్న ధాన్యాన్ని గోదాములకు తరలించాలి
- అడిషనల్ కలెక్టర్ మాధవి



నవతెలంగాణ-ఝరాసంగం

సొసైటీల్లో రైతుల నుండి విక్రయిస్తున్న జొన్న కొనుగోళ్లను వేగవంతం చేసి.. కొన్న ధాన్యాన్ని వెంటనే లారీలలో గోదాములకు తరలించాలని సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ మాధవి తెలిపారు. ఝరాసంగం మండల పరిధిలోని ఏడాకులపల్లి, ఝరా సంగం కేంద్రాల్లో మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో విక్రయిస్తున్న కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈనెల 31వ తేదీ వరకు జొన్నల కొనుగోళ్ళను పూర్తి చేయాలని, విక్రయించిన ధాన్యాన్ని వెంటనే గోదాములకు పంపించాలని మార్క్ఫెడ్ డిఎం శ్రీదేవికి ఆదేశించారు. ఆమె వెంట జహీరాబాద్ ఆర్డిఓ ఎస్ రాజు, తహసిల్దార్ సంజీవరావు, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, ఆర్ఐ రామారావు, సొసైటీ సీఈవోలు నిసార్, శ్రీశైలం తదితరులున్నారు.

అంతర్జాతీయ సదస్సుకు గీతం ఆతిథ్యం

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఐపీఎల్ గ్లోబల్ ఫోరమ్ వారి 14వ అంతర్జాతీయ సదస్సుకు గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ అతిథ్యం ఇవ్వబోతున్నట్టు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. 'స్థిరమైన వ్యర్థ పదార్థాల నిర్వహణ, వృత్తాకార ఆర్థిక వ్యవస్థ' (సస్టెయినబుల్ వేస్ట్ మేనేజ్ మెంట్, అండ్ సర్క్యులర్ ఎకానమీ)పై ఈ ఏడాది నవంబర్ 28 నుంచి డిసెంబర్ 1 వరకు నాలుగు రోజుల అంతర్జాతీయ సదస్సును గీతమ్ లో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ఎయిర్ అండ్ వాటర్ ఆధ్వర్యంలో, ఐక్యరాజ్య సమితి ప్రాంతీయాభివృద్ధి కేంద్రంతో (యుఎన్ ఆర్ సీడీ) సహా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పలు సంస్థల సహకారంతో ఈ ప్రతిష్టా త్మక అంతర్జాతీయ సదస్సును నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.ఈ సదస్సు హై బ్రిడ్ విభాగంలో నిర్వహిస్తున్నామని, ప్రతినిధులు స్వయంగా హాజరు కావడాన్ని ప్రోత్సహిస్తున్నామని, అయితే అందుకు వీలుకాని వారు వర్చువల్ (ఆన్ లైన్ విధానంలో పాల్గొనవచ్చున్నారు. మాస్టర్స్-పీహెచ్ డీ విద్యార్థులు, పరిశోధకులు, పరిశ్రమల ప్రతినిధులు, ప్రభుత్వ సంస్థలు, మున్సిపాలిటీలు, మురుగు నీటి నిర్వహణ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొనవచ్చున్నారు.ఈ సదస్సులో పరిశోధనా పత్రాలను సమర్పించవచ్చున్నారు. ఆయా జర్నల్స్ మార్గదర్శకాలకు అనుగుణంగా సమర్పించిన పూర్తిస్థాయిలో సిద్ధంచేసిన పత్రాలను సాలిడ్ వేస్ట్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్, జర్నల్ ఆఫ్ ఎనర్జీ సెక్టార్ మేనేజ్మెంట్ వంటి నాటి ప్రత్యేక / సాధారణ సంచికలలో ప్రచురిస్తారని తెలియజేశారు. ఆయా పత్రాలను iconswm-ce@gitam.edu or iconswm.ce@iswmaw.net కు పంపించాలన్నారు. ఆసక్తి గలవారు తమ పేర్ల నమోదు, ఇతరత్రా వివరాల కోసం సదస్సు నిర్వాహకుడు డాక్టర్ వైఎల్.పీ. తోరానిని 88867 85076 ద్వారా సంప్రదించాలన్నారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆతిథ్యం ఇస్తున్న 14వ అంతర్జాతీయ సదస్సులో వ్యర్థ పదార్థాల నిర్వహణ, వృ త్తాకార ఆర్థిక వ్యవస్థలోని నిపుణులతో ముఖాముఖి చర్చించే అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని సూచించారు.

రామచంద్రాపురంలో గుట్కా స్వాధీనం



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని కనుకుంట ఏరియాలో గల బాలాజీ కిరాణా జనరల్ స్టోర్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన గుట్కాని అమ్ముతుండగా పోలీస్‌లు సోమవారం పట్టుకున్నారు. షాప్‌లో వున్న సుమారు రూ.25 వేల విలువ చేసే గుట్కా ప్యాకెట్లను స్వాధీన పరుచుకున్నారు. నిందితుడు ప్రభాకర్‌నుఅరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగాఎస్ఐ శశాంక్ మాట్లాడుతూ.. నిషేధిత గుట్కాను అమ్మడం గానీ, సరఫరా చేయడం గానీ చేస్తే చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామన్నారు.

కార్యకర్త కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-కల్హేర్

కల్హేర్ మండలంలోని కృష్ణాపూర్ గ్రామానికి చెందిన జన్మల ఎంకన్న సతీమణి సోమవారం మరణించింది. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి.. మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని అందించారు. ఆయనతోపాటు పార్టీ మండలాధ్యక్షులు రామ్‌సింగ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ, ఎంపీటీసీ అంజయ్య సాగర్, పట్వారి సాయిలు, నాయకులు కార్యకర్తలు ,వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న నీలం మధు



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మల్లన్న స్వామి బ్రహ్మోత్సవాల్లో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పార్లమెంట్‌కు సంబంధించి అత్యధిక స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు పుట్ట నరసింహ రావు, టీపీసీసీ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు మద్ది వీరారెడ్డి, అన్నారం మాజీ సర్పంచ్ తిరుమల వాసు, కావలి శంకర్, నారబోయిన శ్రీనివాస్, అలేటి శ్రీనివాస్, కుమ్మరి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు


విత్తన కొనుగోలుపై రైతులకు అవగాహనా సదస్సులు




నవతెలంగాణ-జోగిపేట

విత్తన కొలుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అక్సాని పల్లి, చింతకుంట, మాసానిపల్లి, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో అందోల్ డివిజన్ వ్యవసాయ అధికారి అరుణ, మండల వ్యవసాయ అధికారి విజయరత్నలతో పాటు సిబ్బంది సోమవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు.. పత్తి విత్తనాలు, ఇతర విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల మీద సంక్షిప్తంగా తెలియజేశారు. అందులో భాగంగా రైతులు 60 ఎమ్ఎమ్ కన్న మించి వర్షపాతం నమోదైన వెంటనే విత్తనాలను విత్తుకోవాలని సూచించారు. వేడి వలన మొలకెత్తు శాతము తగ్గిపోయే అవకాశం ఉంటుందన్నారు. లూస్‌బాగ్స్‌లో ఎవరైనా అమ్మితే, కొనుగోలు చేయొద్దన్నారు. సమాచారం ఇస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విత్తనాలు కొనుగోలు అధికృతం ఉన్న డీలర్ల దగ్గరే కొనుగోలు చేయాలని.. వారి వద్ద నుంచి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.చట్ట విరుద్ధమైన హెర్బిసైడ్ టోలరెంట్ కాటన్ విత్తనాలని ఎవరైనా కొనుగోలు గాని అమ్మకాలు గానీ చేస్తే.. కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రెస్‌క్లబ్ మండలాధ్యక్షుడిగా కే.రవీందర్



రవీందర్



నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండల నూతన ప్రెస్‌క్లబ్ మండలాధ్యక్షుడిగా నవతెలంగాణ రిపోర్టర్ కె.రవీందర్, ప్రధాన కార్యదర్శిగా మంగలి యాదగిరి, కోశాధికారిగా జీవరత్నం ఎన్నికయ్యారు. సోమవారం గుమ్మడి దల మండల కేంద్రంలో అర్హులైన జర్నలిస్ట్ సభ్యుల సమక్షంలో ఎన్నికను నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. మండల జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు నర్సింగ్ సాగర్, రామకృష్ణ, జీవరత్నం, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సత్యం, శ్రీకాంత్, భానుచందర్, సన్నీ రాజ్, ఐలేష్ తదితరులు ఉన్నారు.

రమాబాయికి ఘన నివాళ్లు..



నవతెలంగాణ-కల్హేర్

రమాబాయి అంబేద్కర్ 89 వర్ధంతిని యువజన దళిత సంఘాల సీనియర్ నాయకులు దేవదాస్ మరియు మండల అంబేద్కర్ సంఘం ,యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ ప్రతీ విజయం వెనుక ఆయన సతీమని రమాబాయి త్యాగం, కృషి ఉన్నదన్నారు. బహుజన జాతి కోసం ఆమె చేసిన త్యాగం వెల కట్టలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయ కుల దేవదాస్, మండల అంబేద్కర్ యూత్ అధ్యక్షులు జీ.ప్రకాష్, అశోక్, భీమయ్య, దేవయ్య ఎస్.రాఘవేందర్, రాజు, వెంకట్ రెడ్డి, రమేష్ సెట్ తదితరులు పాల్గొన్నారు.

'మామిడి'పై వర్షం దెబ్బ

- చెడగొట్టు వానలకు నేలరాలిన పూత, పిందె
- వడగండ్ల ధాటికి దెబ్బతిన మామిడి కాయలు
- ఈ ఏడాది ప్రారంభం నుంచే మొదలైన నష్టాలు
- ఇటీవలే కురిసిన వర్షాలకు చాలావరకు నేలరాలిన వైనం..



నవతెలంగాణ-జహీరాబాద్

చెడగొట్టు వానలు ఈ ఏడాది ప్రారంభం నుంచే మామిడి సాగును తీవ్రంగా దెబ్బతీశాయి. మామిడి పూత, పిందే దశలో ఉన్నప్పుడు కురిసిన వర్షాలు రైతులపై పెనుభారాన్ని మోపాయి. పూత, పిందే నేలరాలడంతో దిగుబడి మొత్తం తగ్గిపోయింది. మిగిలిన పూత.. కాయలుగా మారిన దశలో వడగండ్ల వానలు కురిశాయి. దాంతో చాలా వరకు కాయలు నేలరా లడంతో పాటు.. చెట్టుపై ఉన్నవి కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి. దాంతో మామిడి రైతులకు ఈ ఏడాది తీవ్ర నష్టం వాటిల్లింది.

ఈ ఏడాది ప్రారంభంలో చెట్లకు విపరీతంగా పూత పూసింది. పూత నుండి బింద దశకు వచ్చే సమయంలో చెడగొట్టు వానలు పడ్డాయి. ఈ వానలకు పూత పూర్తి స్థాయిలో రాలిపోవడంతో పాటు.. ఒక రకమైన వైరస్ వ్యాప్తి చెందింది. దాంతో కాత కాయకుండానే ఎక్కడికక్కడ స్తంభించిపోయింది. అప్పటికే కాసిన కాసిన్ని పిందెలు కాయలుగా మారాయి. మామిడి కాయలు మంచి దశలో ఉండగా.. వడగండ్ల వానలు పడడంతో చాలా వరకు నేల రాలాయి. ఉన్న కాయలు కూడా దెబ్బతినడంతో.. పండ్ల లోపల పురుగులు వస్తున్నాయని దాంతో మార్కెట్లో ధర ఒకేసారి పడిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జహీరాబాద్‌లో పెరిగిన సాగు..

జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగుడంపల్లి, కోహీర్, జహీరాబాద్, న్యాల్కల్, ఝరాసంఘం మండలాల్లో ఏడాదికేడాది మామిడి సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. దాంతో ప్రతీయేడు సాగు విస్తీర్ణం పెరుగుతూ వస్తున్నది. భూగర్భ జలాలు రోజురోజుకూ అడుగంటిపోతున్నాయి. దాంతో వర్షాధారితంగా పండే పంట మామిడి పంటపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఉన్న కాసింత బోర్లతో డ్రిప్ ద్వారా బండ ప్రాంతం భూముల్లోనూ మామిడి తోటల పెంపకం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో 2021లో 7 వేల ఎకరాల్లో మామిడి సాగు చేయగా.. ప్రతీయేడు 100 నుండి 200 ఎకరాల్లో సాగు పెరుగుతున్నది. ప్రస్తుతం 10 నుంచి 11 వేల ఎకరాలలో మామిడి తోటలు సాగు చేస్తున్నట్టు వ్యవసాయ అధికారుల రికార్డులు తెలుపుతున్నాయి.

వ్యాపారస్తులకూ నష్టమే..

వ్యాపారస్తులు మామిడి తోటలు పూత దశలో ఉండగానే.. తోటలను పరిశీలించి వాటిని కొనుగోలు చేస్తారు. పూత సమయం నుంచి కాత వరకు ఎరువులు, మందులు, నీటి సరఫరా కలుపు లాంటివి అన్నీ వారే చూసుకుంటారు. ఇందుకు రెండు లక్షల వరకు ఖర్చు అవుతున్నది. ఒక ఎకరా భూమిలో 80 నుండి 90 చెట్లను నాటుతారు. వాటి ఆధారంగానే వ్యాపారస్తులు చెట్లకు ధర చెల్లించి ఏడాదికి రూ.50 వేల నుంచి లక్ష వరకు చెల్లించే కౌలుకు తీసుకుంటారు. తోట సాగుకు కావాల్సిన ఖర్చు మొత్తం కౌలుదారులే భరిస్తారు. ఈ నేపథ్యంలో అకాల వర్షాలు వ్యాపారస్తులను తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. విపరీతంగా పూత ఉన్నదని మంచి రేటుతో కొనుగోలు చేస్తే.. పంట చేతికొచ్చే సరికి సగానికి పైగా వర్షాలతో దెబ్బతింటున్నదని వ్యాపారస్తులు వాపోతున్నారు.

మార్కెట్‌లో బ్రోకర్లదే రాజ్యం..

జహీరాబాద్ ఫ్రూట్ మార్కెట్‌లో మామిడి రైతులను బ్రోకర్లు ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారని రైతులు లబోదిబోమంటున్నారు. సాయంత్రం నుంచి ఉదయం 7 గంటల వరకు మార్కెట్‌కు వచ్చిన పండ్లను 7.30 గంటల నుంచి 9 గంటల వరకు వేలంపాట వేస్తారు. అయితే ఏ దుకాణం ముందు వేలంపాటలు నిర్వహిస్తే ఆ దుకాణం యజమాని ఇష్టానుసారంగా కమిషన్ తీసుకోవడంతోపాటు రైతులకు మద్దతు ధర లభించేందుకు ఏ విధమైన కృషి చేయడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు పండ్ల మార్కెట్ నిర్వహణపై చర్యలుచేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రజల సురక్షిత ప్రయాణం మా బాధ్యత..

- మహిళల భద్రతకు పెద్దపీట
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్
- ప్రజల సురక్షిత ప్రయాణానికి రక్షణగా మై ఆటో ఇస్ సేఫ్ ఆటో స్టిక్కర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజల సురక్షిత ప్రయాణం తమ బాధ్యత అని జిల్లా ఎస్పీ రూపేష్ అన్నారు. సోమవారం ఆటో స్టిక్కరింగ్ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద మై ఆటో ఇస్ సేఫ్ స్టిక్కర్ ఆవిష్కరించి మాట్లాడారు. సంగారెడ్డి జిల్లాలో ప్రజల సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా 'మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా సంగారెడ్డి, పటాన్ చెర్వు, నారాయణఖేడ్ జహీరాబాద్ సబ్ డివిజన్ లలో గల సుమారు 2000 ఆటోలకు (ఆటో ముందు, వెనక, డ్రైవర్ సీట్ వెనకాల ప్రయాణికులకు కనిపించే విధంగా) స్టిక్కరింగ్ చేయడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ఆటోకు కూడా ఈ స్టిక్కరింగ్ చేసి…రన్నారు. ప్రయాణికులు ఎవరైనా ఆటోలో ప్రయాణించే ముందు మొదటగా ఆ ఆటోకు 'మై ఆటో ఇస్ సేఫ్" అనే స్టిక్కరింగ్ ఉందా అని గమనించాలన్నారు. ఆటోలో ప్రయాణి స్తున్నప్పుడు ఆటో డ్రైవర్ అసభ్యంగా ప్రవర్తించినా, దురుసుగా మాట్లాడినా, మరేయితర సమస్యలు ఎదురొన్నా.. ప్రయాణిస్తున్న ఆటో డ్రైవర్ సీట్ వెనకాల గల క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయాలన్నారు. వెంటనే ఆ ఆటో డ్రైవర్‌కు సంబంధించిన పూర్తి సమాచారం మొబైల్‌లో కనిపిస్తాయన్నారు. ఆ వివరాలను స్క్రీన్ షాట్ తీసుకోవాలన్నారు. డిస్‌ప్లే పైన 'కంప్లైంట్', 'కంప్లైంట్ టు షీ-టీం', 'ఎమర్జెన్సీ' 'రేట్ యువర్ ఆటో' అను ఆప్షన్స్ కనిపిస్తాయని.. మీకు తలెత్తిన సమస్య గురించి పైన కనిపిస్తున్న ఆప్షన్స్ ఎంచుకోవాలన్నారు. మీ వివరాలను, సమస్యను, స్క్రీన్ షాట్‌ను అప్లోడ్ చేసి సబ్మిట్ చేస్తే.. వారి ఫిర్యాదు నేరుగా సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయం లో వున్న కంట్రోల్ రూమ్‌కు చేరుతుందన్నారు. కంట్రోల్ రూమ్ లో సిబ్బంది మీ కంప్లైంట్ రిసీవ్ చేసుకున్న వెంటనే సంబంధించిన ఆటో వివరాలను లోకల్ పోలీసులకు తెలియపరిచి, సమస్యకు పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. స్టిక్కరింగ్ పోస్టర్‌ను ఆటో డ్రైవర్లకు అందజేశారు. ఎస్పీ స్వయంగా ఆటోలో కూర్చొని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసిన అనంతరం వివరాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావు, సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, సంగారెడ్డి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుమన్, పటాన్‌చెరు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రావణ్, సంగారెడ్డి పట్టణ ఇన్‌స్పెక్టర్ భాస్కర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కరసగుత్తిలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నాగల్‌గిద్ద మండలంలోని కరసగుత్తి గ్రామంలో శ్రీ మహాలక్ష్మీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంద రూ ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎండలు చాలా ఉన్నాయని పనులకు వెళ్లే వాళ్ళు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉచిత ఆరోగ్య శిబిరాన్ని గ్రామంలో నిర్వహించినందుకు హాస్పిటల్ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయ కులు సంగనా కరముంగి మాజీ సర్పంచ్ గుండెరావు పాటి ల్, గౌడగన్ మాజీ సర్పంచ్ అనిల్ పాటిల్, ఫ్యాక్స్ చైర్మెన్ అంజిరెడ్డి, నాయకులు సచిన్‌పాటిల్ తదితరులు పాల్గొన్నారు.



దుర్గాదేవి వార్షికోత్సవంలో జెడ్పీటీసీ ప్రత్యేక పూజలు..

నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని కృష్ణాపూర్‌లో దుర్గాదేవి ఆరోవ వార్షికోత్సవం, బోనాలు, యజ్ఞం మరియు అన్నదాన కార్యక్రమం సోమవారం గ్రామస్తుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కల్హేర్ జెడ్పీటీసీ నరసింహారెడ్డి సతీసమేతంగా, కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని యజ్ఞం చేసి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సక్రమంగా కురిసి పంటలు బాగా పండాలని మొక్కుకున్నారు. ఈకార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ దంపతులు కృష్ణారెడ్డి శకుంతల, డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు దంపతులు విజయేందర్‌రెడ్డి సువర్ణ,గోపాల్‌రెడ్డి ప్రవీల,సాయిరెడ్డివిజయ,శోభరాణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కులాంతర వివాహం చేసుకున్నాడని.. యువకుడి ఇంటిపై దాడి

- పదిరోజులుగా మృత్యువుతో పోరాడి ఆదివారం యువకుడి తండ్రి మృతి
- నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్



నవతెలంగాణ-సంగారెడ్డి

ఓ దళిత యువకుడు కులాంతర వివాహం చేసుకున్నాడని.. అతడి ఇంటిపై అగ్రకుల పెత్తందార్లు పదిరోజుల క్రితం దాడికి పాల్పడగా యువకుడి తండ్రి తీవ్రంగా గాయపడ్డాడు. నాటి నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆదివారం మృతి చెందాడు. ఈ ఘటన కోహిర్ మండలంలోని బడంపేట్‌లో జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. బడంపేట్ గ్రామానికి చెందిన ఓ దళిత యువకుడు అదే గ్రామానికి చెందిన అగ్ర కుల అమ్మాయిని ప్రేమించాడు. అయితే వారిద్దరూ మైనర్లే అయినప్పటికీ.. అవగాహనరాహిత్యంతో ఈనెల నాలుగో తేదీన వివాహం చేసుకున్నారు. అమ్మాయి కుటుంబ సభ్యు లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో.. వారిద్దరిని పోలీ సులు స్టేషన్‌కు పిలిపించారు. అమ్మాయిని తల్లిదండ్రులకు అప్పజెప్పి.. అబ్బాయిని జైలుకు పంపించారు. అయితే దళితుడు కులాంతర వివాహం చేసుకున్నాడనే కోపంతో.. గ్రామానికి చెందిన కొందరు అగ్రకుల పెత్తందార్లు ఈనెల 17న దళిత యువకుడి ఇంటిపై దాడి చేశారు. ఈ దాడిలో ఆ యువకుడి తండ్రి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే ఆయ న్ను ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా.. ఆదివారం రోజున మృతి చెందాడు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

-కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్

ఈ మేరకు సోమవారం సంగారెడ్డిలోని కేవీపీఎస్ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో -కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ మాట్లాడుతూ.. ప్రేమించి పెళ్లి చేసుకుంటే దాడులు చేస్తారా...? చంపేస్తారా...? అని ప్రశ్నించారు. ఇది అత్యంత హేయమైన చర్య అన్నారు. దళితుడి ఇంటిపై దాడి చేసి తీవ్రంగా కొట్టి చంపేసిన వారందరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, అటెంప్ట్ మర్డర్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత దళిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, ఆ కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పెద్ద ఎత్తున అందరూ చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, జిల్లా సహాయ కార్యదర్శి బి. ప్రవీణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్, శ్రీకాంత్, నాయకులు శ్రీహరి, మల్లేశం, భీమ్రావు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ నుంచి పుదిచ్చేరికి సైకిల్ యాత్ర



నవతెలంగాణ-పటాన్‌చెరు

హైదరాబాద్ నుంచి పుదుచ్చేరికి నలుగురు సైకిలిస్టులు మొదలెట్టిన సైకిల్ యాత్రను మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రారంభించారు. మండలంలోని చిట్కుల్‌లో గల నీలం మధుక్యాంపు కార్యాలయంలో సైక్లింగ్ యాత్రను జెండా ఊపి సోమవారం ప్రారంభించారు. బీహెచ్ఈఎల్‌కు చెందిన నలుగురు యువకులు ధనరాజ్ గౌడ్, అరుణ్ తేజ్ గౌడ్, బద్రీనాథ్, పవన్ లు చిట్కుల్ నుంచి పుదుచ్చేరి వరకు చేపట్టిన ఈ సైకిల్ యాత్ర సంకల్పానికి మధు చేయూతనిచ్చారు. వారు సుమారు 11 నుంచి 12 రోజులు సైకిల్ పై ప్రయాణించి పుదుచ్చేరికి చేరుకోనున్నారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ.. నలుగురు యువకులు సైకిల్ యాత్ర చేపట్టడం అభినందనీయమన్నారు. హైదరాబాదు నుంచి పుదుచ్చేరి మధ్యలో వివిధ ప్రాంతాల సాంస్కృతిని ప్రజలకు చేరవేసే విధంగా యువకులు నడుంబిగించడం సంతోషంగా ఉందన్నారు. సైకిల్ పై యాత్రను కొనసాగిస్తున్న యువకులకు తన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు నరసింపరెడ్డి, మాజి సర్పంచ్ వెంకన్న పిఏసిఎస్ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, తిరుమల్‌రెడ్డి,సంగ్రామ్, మధుసూదన్,శివ, తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేస్తే బిల్లు తప్పనిసరి



నవతెలంగాణ-న్యాల్‌కల్

విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు రైతులు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని మండల ఏవో లావణ్య సూచించారు. వడ్డి, ఖలీల్‌పూర్, బసంతపూర్, మిర్జాపూర్(యన్), హద్నూర్, చీకుర్తి, తాటిపల్లి ఆయా గ్రామాల క్లస్టర్లలో విత్తనాల కొనుగోలుపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తగిన సూచనలు చేశారు. ఫర్టిలైజర్ షాపుల్లో లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దే ఎరువులు, విత్తనాలు, మందులు కొనుగోలు చేయాలని.. అదేవిధంగా బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా వ్యవసా య క్లస్టర్లు ఏఈ ఓలు షరీఫ్, సనిత్‌రెడ్డి, సాయి లు, నికిత మాధవి, మమత, అర్చన తదితరులు ఉన్నారు.

ఉపాధి హామీలో జియో ట్యాగింగ్‌ను రద్దుచేయాలి



నవతెలంగాణ-రాయికోడ్

ఉపాధి హామీ పనుల్లో జియో ట్యాగింగ్‌ను రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింలు డిమాండ్ చేశారు. రాయికోడ్, కుస్నూర్ గ్రామాల్లోని ఉపాధి హామీ పని ప్రదేశాలను మండల కమిటీలతో కలిసి సోమవారం సందర్శించారు. కేంద్రం ప్రభుత్వం ఉపాధిలో అనేక మార్పులు చేస్తున్నదన్నారు. అందులో భాగంగా రాష్ట్ర సాఫ్ట్‌వేర్‌ను కేంద్రం చేతిలోకి తీసుకుని.. పనుల్లో అనేక మార్పులను చేస్తున్నదన్నారు. జియో ట్యాగింగ్ పేరుతో వర్క్ ఐడి దగ్గర ఫోటోలు దింపే సిస్టం వల్ల కూలీలకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్లో కూడా నిధుల్ని తగ్గిస్తూ.. ఉపాధి నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నదన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 10 ఏండ్ల కాలంలో పనిముట్లు, టెంట్లు, మంచినీరు, మెడికల్ కిట్ల లాంటి సౌకర్యాల్ని కట్ చేసిందన్నారు. కూలీలకు డబ్బులు కూడా ఇవ్వడం లేదన్నారు. వెంటనే ఉపాధి బకాయిలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి దశరథ్ మాట్లాడుతూ.. రోజుకు రూ.800 కూలి ఇస్తే తప్ప పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీలు బ్రతికే పరిస్థితి లేదన్నారు. అంతేకాకుండా ఏడాదికి 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మీనాక్షి, సంపూర్ణ, నరసమ్మ, నవీన్, మానేయ్య రామచంద్రి, రుక్కమ్మ, బేతయ్య యాదుల్, రాములు, సిద్ధన్న, రవి, శీను తదితరులు పాల్గొన్నారు.



ఎంగేజ్మెంట్ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మనూర్

మనూర్ ఎంపీటీసీ తనయుడు యువ కాంగ్రెస్ నాయకుడు జి.సిద్ధార్థరెడ్డి ఎంగేజ్‌మెంట్ జహీరాబాద్‌లో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవ్‌రెడ్డి హాజరయ్యారు. ఆయనతో పాటు డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పి.సుధాకర్‌రెడ్డి, దిగంబర్ రెడ్డి, సంగారెడ్డి పండరిరెడ్డి, విట్టల్ రావు పాటిల్, దొండిరావు, దత్తు, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుపై ఆసక్తిని పెంచుకోవాలి

నేచర్ ఐకాన్ యూత్ అధ్యక్షులు స్వామి

నవతెలంగాణ - మనోహరాబాద్



విద్యార్థులు ఆటలతో పాటు చదువుపై ఆసక్తిని పెంచుకోవాలని నేచర్ ఐకాన్ యూత్ అధ్యక్షులు స్వామి విద్యార్థులకు సూచించారు. సోమవారం గ్రామంలోని గ్రంథాలయంలో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్స్ మరియూ నేచర్ ఐకాన్ యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించి పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహకంగా బహుమతులను అందజేశారు. అలాగే పదవ తరగతి పైర్తయిన విద్యార్థులకు పై చదువులకు వెల్లడానికి సూచనలు సలహాలను ఇచ్చారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూచారం కమ్యూనిటీ లైబ్రరి వాలెంటీర్ ఇంచార్జ్ సాయికిరణ్‌తో పాటు నేచర్ ఐకాన్ యువత సభ్యులు పాల్గొన్నారు.

మైరాడ ఆధ్వర్యంలో చెరువుల పునరుద్ధరణ

27ఎంఎన్‌బి06

నవతెలంగాణ-మనోహరాబాద్



ఐటీసీ-ఎంఎస్‌కె వారి ఆర్థిక సహకారంతో మైరాడ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో చెరువుల సునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో బాగంగా మండలంలోని పోతారం గ్రామంలో గ్రామ చెరువు పునరుద్దరణ కార్యక్రమాన్ని చేపట్టారు. చెరువుల పునరుద్దరణ కార్యక్రమంలో బాగంగా గ్రామంలోని పిరమండ్ల కుంటలో చెరువు పూడికతీత, మరియు కట్టను బలపరుచుట లాంటి పనులను చేట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బడికోలు మాధవరెడ్డి, డబ్లుయూజి గ్రూపు సభ్యులు, ఐటీసీ-ఎంఎస్‌కె ప్రతినిధులు లక్ష్మినారాయణ, రాజు, సాగర్, మైరాడ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ అజయ్, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

పంచాయతీ రికార్డులను పరిశీలించిన డిపిఓ

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలో సోమవారం మెదక్ డిపిఓ యాదయ్య గ్రామ పంచాయతీ అసెట్స్ వెరిఫికేషన్‌లో భాగంగా పంచాయతీ కార్యదర్శి నర్సింలుతో కలిసి నిజాంపేట్ గ్రామంలో హరితహరం నర్సరీ, పల్లె ప్రకృతి వనం, తెలంగాణా క్రీడా ప్రాంగణం, వైకుంఠధామం, సెగ్రిగేషన్ షెడ్, గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు.

బండ్ల ఊరేగింపు

నవతెలంగాణ-టేక్మాల్



మండల పరిధిలోని బోడుమెట్పల్లి గ్రామంలో వెలిసిన వీరభద్ర జాతర ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామికి బండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీలు పర్యవేక్షణ ఇచ్చి ఎలాంటి సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నారు. ప్రతి సంవత్సరం బండ్ల ఊరేగింపు ఆనవాయితీగా వస్తుందని ఆలయ కమిటీ చైర్మన్ బసవరజ్ అన్నారు. గత తరాల నుండి ఈ ఆచారం వస్తుందని దాన్ని కొనసాగించే బాధ్యత తమపై ఉందన్నారు. బండ్లను తిలకించడానికి మండల పరిధిలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తిలకించారు. కుల సంఘాలు అన్ని పాల్గొన్న అని చెప్పారు.

మక్క రాజుపేట రోడ్‌లో ఇరువైపుల అక్రమ నిర్మాణాలు ఆపాలి

నవతెలంగాణ - చేగుంట



చేగుంట పట్టణ కేంద్రం మక్క రాజుపేట రోడ్డులో గల ఉన్న ప్యానాదికి ఇరువైపులా అక్రమ నిర్మాణాలు ఆపాలని కోరుతూ మండల ఈవో నాగభూషణంకు సోమవారం ఎస్సీ కాలనీ వాసులు గ్రామపంచాయతీ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. వర్షాకాలంలో వచ్చే నీరు వల్ల ఎస్సీ కాలనీ మునుగుతుందని వారు వాపోయారు. ప్యానాది కానల మధ్య భూములు కొనుగోలు చేసి ఇండ్ల నిర్మాణాలు చేస్తున్నారు. దీనివల్ల వర్షాకాలం అలుగు నీరు సక్రమంగా వెళ్లకుండా ఇళ్ల దగ్గర నీళ్లు నిలిచిపోతున్నాయని వారు తెలిపారు. దీన్ని వల్ల ప్రాణానికి, ఇండ్లకు ప్రమాదం జరగవచ్చున్నారు. ప్యా నాది చుట్టూ ప్రక్కల ఇండ్ల నిర్మాణానికి పర్మిషన్లు ఇవ్వరాదని కాలనీవాసులు వేడుకున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఏఈ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ -వెల్దుర్తి



మండల కేంద్రంలోని 132 కెవి సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పరిధి రామయ్య పల్లి, ఉప్పులింగాపూర్, దామరంచ, అందువులపల్లి, సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. వినియోదారులు గమనించి అధికారులకు సహకరించాలని కోరారు.

వెంకటరామిరెడ్డికి 50 వేల మెజార్టీ ఖయం

నవతెలంగాణ- కౌడిపల్లి



మెదక్ బిఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి 50వేల మెజార్టీతో రావడం ఖాయమని సామ్య నాయక్ పేర్కొన్నారు. సోమవారం సామ్య నాయక్ విలేకరులతో మాట్లాడుతూ ఒక కలెక్టర్ గా మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి మార్ముల గ్రామాలలో విద్యార్థులు ఆర్థిక పరిస్థితులు బాగాలేక చదువుల వెనుకబడడంతో అధి గమనించిన వెంకటరామిరెడ్డి 100 కోట్లతో ట్రస్టు ద్వారా నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు ఆ టెస్ట్ ద్వారా చదువును అందించేందుకు ముందుకు వచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయకపోతే బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ధర్నాలు రాస్తారోకోలు చేయడానికి వెనుకాడది లేదని ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ గిరిజనులకు ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు మేనిఫెస్టోలో చెప్పిన కన్నా ఎక్కువగా సంక్షేమ పథకాలు అందించి 10 సంవత్సరాలు మంచి పాలనా అందించిందని ఆయన గుర్తు చేశారు.

రోహిత్ రావుకు మంత్రి పదవి ఇవ్వడం సంతోషం

నవతెలంగాణ - నిజాంపేట

మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావుకు మంత్రి పదవి వస్తుందని పలు ఛానల్లో టెలికాస్ట్ కావడంతో మాల మహానాడు మండల అధ్యక్షులు బండారి చంద్రయ్య ఆనందం వ్యక్తం చేశారు. నిజాంపేట మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 35 సంవత్సరాల క్రితం మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులకు మంత్రి పదవి ఉండేదని ఇన్ని సంవత్సరాలకు మైనంపల్లి రోహిత్ రావుకు మంత్రి పదవి రావడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఆయనకు మంత్రి పదవి రావడంతో మెదక్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. వెనుకబడిన మెదక్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలంటే మైనంపల్లి రోహిత్ రావుకు తప్పకుండా మంత్రి పదవి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఉపాధి హామీ కూలీలకు పని కల్పించండి

- జిల్లా పరిషత్ సీఈవో ఎల్లయ్య

నవతెలంగాణ-వెల్దుర్తి



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని సోమవారం జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య డిప్యూటీ సీఈవో రంగాచార్యులు ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. ముఖ్యంగా ఉపాధి హామీ పనులు కోసం కూలీల సంఖ్యను పెంచాలని సూచించారు. తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఎంపీడీవో కార్యాలయం అధికారులను ఆదేశించారు. ఈజీఎస్ నర్సరీలు ఎలా ఉన్నాయని మొక్కలను సంరక్షిస్తున్నారా అని ఏపీఓ రాజును అడిగి తెలుసుకున్నారు. ఈ ఎండాకాలంలో మొక్కలు ఎండిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు 15 రోజుల్లో వర్షాలు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయని అప్పటివరకు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలన్నారు. రికార్డులను పరిశీలించిన సీఈఓ ఎల్లయ్య సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో విగ్నేశ్వర్, ఎంపీడీవో కార్యాలయం సీనియర్ నాయకులు ఆనంద్, జూనియర్ సహాయకులు శైలేందర్ రెడ్డి, ఏపీవో రాజు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ వాడకు చెందిన ఇరగ దిండ్ల రమేష్ ఇటీవలే మృతి చెందగా మృతుని కుటుంబానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు 50 కిలోల బియ్యాన్ని సోమవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల వెంకటేష్, అక్కన్నపేట వడ్డెర సంఘం మండల అధ్యక్షులు ఇరగ దిండ్ల కుమార్, గొల్లెన ప్రశాంత్, కస్తూరి శీను, గొల్లేని రవి, గొల్లేని సమ్మయ్య పాల్గొన్నారు.

ఎన్నికల అంతిమ ఫలితాన్ని ఆకస్మికంగా ప్రకటించొద్దు

చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్

నవతెలంగాణ-మెదక్





పోలైన ఓట్ల లెక్కింపు అన్ని విధాలుగా సక్రమంగా జరిగిందో లేదో క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తుది ఫలితాన్ని ప్రకటించాలని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులతో కౌంటింగ్ కసరత్తు కోసం జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించారు. జ్ఞానేష్ కుమార్, ఎలక్షన్ కమీషనర్, దేశంలోని స్పెక్ట్రమ్‌లోని అధికారులందరికీ పోలింగ్‌ను విజయవంతంగా నిర్వహించినందుకు, ఎన్నికల నిర్వహణకు కృషి చేసినందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. తుది ఫలితం అనంతరం ఫారమ్ నంబర్ 21 సి(గెలుపు సర్టిఫికేట్) జారీ చేయబడుతుందన్నారు. కౌంటింగ్‌లో ప్రతి అంశంలోనూ నిబంధనలను నిశితంగా పాటించాలని, కౌంటింగ్ హాల్‌లలో అన్ని చర్యలలో పారదర్శకంగా ఉండాలని ఆర్ఓలను ఆదేశించారు. కౌంటింగ్ ప్రక్రియ సమయంలో ఏర్పడే ఏవైనా సమస్యలను నిర్వహించడంలో తీవ్ర జాగ్రత్త వహించలాన్నారు. కౌంటింగ్ కోసం తగినంత సంఖ్యలో కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేయాలని, రౌండ్ల వారీగా ప్రకటనలు చేయాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ హాల్‌లోకి వీడియో కెమెరాలు, సెల్‌ఫోన్లు తీసుకురావడం నిషేధం. కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత కల్పించాలని, స్ట్రాంగ్‌రూమ్‌ల నుంచి ఈవీఎంఎస్‌ను తీసుకొచ్చే సమయంలో ఏదైనా అలసత్వం ఉంటే ఎలాంటి లోసుగులు లేదా ప్రోటోకాల్ ఉల్లంఘన జరగొద్దని చెప్పారు. వివి ప్యాట్ స్లిప్‌లను జాగ్రత్తగా నిర్వహించాలని, భవిష్యత్తులో ధృవీకరణ, వ్యాజ్యం ఏదైనా ఉంటే వాటిని లెక్కించిన తర్వాత వాటిని నియమించబడిన సీల్డ్ కవర్‌లో ఉంచాలని కోరారు. హైదరాబాద్ నుంచి తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వికాస్ రాజ్, అడిషనల్ సీఈఓ డీఎస్ లోకేశ్ కుమార్, జాయింట్ సీఈఓ సర్ఫ్ రాజ్ అహ్మద్, డిప్యూటీ సీఈవోలు అబ్దుల్ హమీద్, బి. హరిసింగ్‌లతో కలిసి సదస్సుకు హాజరయ్యారు. మెదక్ కలెక్టర్ కార్యాలయం నుంచి మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం నియమాలను తప్పనిసరిగా పాటించి కౌంటింగ్ నిర్వహిస్తామని, కౌంటింగ్‌కు అన్ని ఏర్పాటు చేశామని, కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ పూర్తి చేశామని, కౌంటింగ్ పారదర్శకంగా, సీసీ టీవీ కెమెరాలు, కేంద్ర బలగాల పహారాల ముందు కౌంటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మాశ్రీ, ఆర్డీవో రమాదేవి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే ఫిర్యాదు చేయాలి

- రశీదును తప్పనిసరిగా తీసుకోవాలి
- మెదక్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు విజయనిర్మల













నవతెలంగాణ-మెదక్

నకిలీ విత్తనాలు ఎవరైనా అమ్మితే రైతులు వెంటనే అప్రమత్తమై ఫిర్యాదు చేయాలని మెదక్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు విజయనిర్మల పేర్కొన్నారు. సోమవారం మెదక్ మండలం మాచవరం గ్రామంలో విత్తనాలు కొనుగొలు చేసే ముందు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నకిలీ విత్తనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత రశీదును తప్పకుండా తీసుకోవాలన్నారు. లైసెన్సు ఉన్న డీలర్ దగ్గర మాత్రమే విత్తనాలను తీసుకోవాలని సూచించారు. పంట దిగుబడి వచ్చేవరకు లేదా పంట కాలం అయిపోయే వరకు బిల్లు రైతు దగ్గరనే భద్రపరుచుకోవాలని తెలిపారు. తీసుకున్న బిల్ మీద విత్తన కంపెనీ పేరు విత్తన రకము బ్యాచ్ నెంబర్ లాట్ నెంబరు రేటు ఉండాలన్నారు. విత్తన ప్యాకెట్ మీద తయారైన తేదీ కాలం ముగిసిన తేదీని గమనించాలని తెలిపారు. గ్రామాల్లో తక్కువ ధరకు తీసుకొచ్చి అమ్మే వారి వివరాలు సంబంధిత వ్యవసాయ అధికారికి తెలియజేయాలన్నారు. పక్క జిల్లా నుండి, పక్క రాష్ట్రాల నుండి తీసుకొచ్చి ఎవరైనా నకిలీ విత్తనాలు, లూస్ విత్తనాలు అమ్మినచో వెంటనే తమకు తెలియజేయాలన్నారు. తొందరపడి లైసెన్స్ డీలర్ దగ్గర కాకుండా ఇతరుల దగ్గర విత్తనాలు తీసుకొని ఇబ్బంది పడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

విత్తనాల కొనుగోళ్ళ విషయంలో రైతులు ఎంతో జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని మండల వ్యవసాయ అధికారి నాగమాధురి అన్నారు. సోమవారం మండల పరిధిలోని లింగ్సాన్‌పల్లి, లింగ్సాన్‌పల్లి తండా, చౌట్లపల్లి, తొగిట, కూచన్‌పల్లి, వాడి, వాడి తండాల్లో నకిలీ విత్తనాలపై కూడళ్ళ వద్ద అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నాగమాధురి మాట్లాడుతూ రైతులు నకిలీ విత్తనాలు కొనుగోలు చేయకుండా ముందు జాగ్రత్తగా సంబంధిత క్లస్టర్?కు సంబంధించిన ఏఈవోల సలహాలు తీసుకోవాల్సిందిగా ఏవో నాగమాధురి కోరారు. ఈ విషయంలో తాము, తమ సిబ్బంది ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని తెలిపామన్నారు.ఈ కార్యక్రమాల్లో ఆయా క్లస్టర్? ఏఈవోలు ప్రశాంత్, భార్గవ్, రాకేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చేగుంట

చేగుంట మండలంలోని ఉల్లి తిమ్మయిపల్లీ, ఇబ్రహింపూర్, బోనాల, కసాన్ పల్లి గ్రామాలలో విత్తన కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఉల్లి తిమ్మయిపల్లి, ఇబ్రహింపూర్‌లో జరిగిన కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ హాజరై రైతులతో వారు మాట్లాడుతూ లూజుగా ఉన్న విత్తనాలు కొనుగోలు చేయరాదని, రైతులు విత్తనం కొనుగోలు చేసిన దుకాణం నుండి రసీదు ను తప్పనిసరిగా తీసుకోవాలని, విత్తన ప్యాకెట్ బిల్లును పంట కాలం పూర్తి అయ్యే వరకు భద్రంగా దాచుకోవాలని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, ప్యాక్ చేసిన అలాగే లేబుల్ చేసిన విత్తనాలను మాత్రమే కొనగలరాని, గడువు ముగిసిన విత్తనాలను కొనుగోలు చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉల్లి తిమ్మయిపల్లి ఏ ఈ ఓ శోభారాణి, కసాన్ పల్లి ఏ ఈ ఓ భువనేశ్వరి, ఇబ్రహీంపూర్ ఏ ఈ ఓ అశోక్ రెడ్డి, బోనాల ఏ ఈ ఓ ప్రవీణ్ , రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-టేక్మాల్

మండలంలోని రైతులు వానాకాలం సీజన్లో కొన్న విత్తనాలకు మందులకు తప్పకుండా రశీదు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మేకల గోవింద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎల్లుపేట్ గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ వానాకాలం సీజన్‌కు సంబంధించి విత్తనాలు కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. జిల్లా వ్యవసాయ అధికారి మేకల గోవిందు మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి. విత్తన ప్యాకెట్, బిల్లులను పంటకాలం పూర్తి అయ్యే వరకు భద్రంగా దాచుకోవాలి. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీ కృత డీలర్స్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, లూజుగా ఉన్న సంచులలో విత్తనాలు కొనుగోలు చేయరాదన్నారు. ఈ అవగాహనా కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారులు మీనా, రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

రానున్న వర్షాకాలం సీజన్‌కు సంబంధించిన నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసే ముందు తీసుకోవలసిన జాగ్రత్తలపై వ్యవసాయ అధికారి ఝాన్సీ రైతులకు అవగాహన కల్పించారు. సోమవారం మండల పరిధి యశ్వంతరావుపేట్, ఆరెగూడెం, అందువలనపల్లి, బండ పోసాని పల్లి, హస్తాల్పూర్, గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనాల కొనుగోలు విషయంలో రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా రైతుల ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారిని ఝాన్సీ మాట్లాడారు. విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. లూస్‌గా ఉన్న సంచుల్లో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదని సూచించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. విత్తన ప్యాకెట్ బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ దగ్గర మాత్రమే నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి కుమార్, గౌతమి, వందన, ఉత్తంకుమార్, రేవతి, రైతులు తదితరుల పాల్గొన్నారు.

నవతెలంగాణ- కొల్చారం

రైతులు విడి విత్తనాలను, లూజు విత్తన బ్యాగులను కొనుగోలు చేయకూడదని మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి అన్నారు. సోమవారం మండలంలోని అంసానిపల్లి, వరిగుంతం, సంగాయిపేట గ్రామాల్లో విత్తన కొనుగోలులో బాగంగా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన దుకాణాల్లో మాత్రమే రైతులు సంబంధిత విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. అలాగే కొనుగోలు చేసిన ప్రతి విత్తన బ్యాగుకు రసీదును తీసుకుని పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలని రైతులకు సూచించారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయుడు సంతోష్ రావు, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

బీసీజీ వ్యాక్సినేషన్‌కు కార్యాచరణ

- కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమాలు
- డీఎంహెచ్ఓ శ్రీరామ్



నవతెలంగాణ-మెదక్

బీసీజీ వ్యాక్సినేషన్ కు అవసరమైన కార్యచరణ చురుగ్గా కొనసాగుతుందని, ఇప్పటికే వివిధ స్థాయిలో శిక్షణ జరుగుతున్నట్లు డీఎంహెచ్ఓ శ్రీరామ్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పెద్దలకు టిబి వ్యాక్సినేషన్ కార్యక్రమ నిర్వహణపై జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులకు, పర్యవేక్షణ అధికారులకు, ఆశ నోడల్ పర్సన్లకు, టిబి నోడల్ పర్సన్లకు, ఎంఎల్ హెచ్‌ఓలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని పెద్దలకు ఉచితంగా బిసిజి వ్యాక్సినేషన్ కు వీలుగా అవసరమైన కార్యాచరణ చురుగ్గా సాగుతుందని, ఇప్పటికే వివిధ స్థాయిలలోని శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, వెల్నెస్ కేంద్రాలు, వ్యాక్సినేషన్ కేంద్రాలలో వ్యాక్సిన్ ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఒక కుటుంబంలో 18 సంవత్సరాల వయసు దాటిన వారిని, 60 సంవత్సరముల వయసు పైబడిన వారిని, పొగ త్రాగే వారు, మధుమేహ వ్యాధితో బాధపడే వారిని గుర్తించనున్నారు. తక్కువ బరువు ఉన్నవారు, ఐదేళ్లలో క్షయ ఔషధాలు వాడిన వారిని, క్షయరోగితో సన్నిహితంగా మెలిగిన వారిని గుర్తించనున్నారు. ఇలాంటి వారికి బీసీజీ టీకాను అందించాలని వైద్యశాఖ నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు స్నేహ శుక్ల, స్టేట్ టిబి కోఆర్డినేటర్ భాను, రాజేంద్ర ప్రసాద్, డిప్యూటీ డిఎంహెచ్ఓ విజయ నిర్మల, అనిలా, అరుణ శ్రీ, మాధురి, నవీన్ కుమార్, శ్రీనివాస్, రమ, సునీల్, పిహెచ్సి వైద్య అధికారులు, సూపర్వైజర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్య సమస్యలను తన దృష్టికి తీసుకురావాలి

- మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ

నవతెలంగాణ-మనోహరాబాద్

మున్సిపల్ పరిధిలో ఎలాంటి పారిశుద్య సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరించి ప్రజలకు సేవలందింస్తానని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ సూచించారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో స్పెషల్ డ్రైవ్‌లో బాగంగా వీధులలో తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా వీధులలో ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత అందరి భాధ్యత అని పరసరాలు పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి అంటు వ్యాధులు రాకుండా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. మురుగు కాల్వలలో ఎలాంటి చెత్తను వేయరాదని దాంతో మురుగు నీరు ఆగిపోయి దాంతో అపరిశుభ్రత నెలకొంటుం దని తెలిపారు. ప్రతి ఒక్కరు అవగాహనతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు బాణాపురం రాజు, పల్లెర్ల రవి, శ్రీశైలంగౌడ్, రవిందర్‌రెడ్డి, నర్సోజిలతో పాటు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



ధాన్యం సేకరణలో అధికారులు అలసత్వం వహించొచద్దు

అగ్నికి ఆహుతై వడ్లు కాలిపోవడం బాధాకరం
మంటల్లో కాలిన వరిధాన్యాన్ని పరిశీలించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి
తక్షణమే లారీలను పంపిన అధికారులు

నవతెలంగాణ- కొల్చారం



ధాన్యం సేకరణలో అధికారులు అలసత్వం వహించొద్దని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సోమన్నగారి రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం పైతర గ్రామంలోని కొనుగోలు కేంద్రం సమీపంలోని పంట పొలాల్లో కొందరు నిప్పు పెట్టడంతో అగ్ని కణాలు వచ్చి కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం బస్తాలపై పడటంతో ధాన్యం రాశులు, బస్తాలు కాలిపోయాయి. ఇందులో కుమ్మరి కిష్టయ్యకు చెందిన సుమారు 100 సంచుల ధాన్యం రాశికి, వెల్మకన్నె భూమయ్యకు చెందిన తూకం వేసిన 150 బస్తాల ధాన్యం సంచులకు నిప్పు అంటుకుంది. విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకులు సోమన్నగారి రవీందర్ రెడ్డి అక్కడికి చేరుకుని బాదిత రైతులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. అనంతరం రంగంపేట సహకారసంఘం చైర్మన్ అరిగె రమేష్ కుమార్ తో మాట్లాడారు. ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదంలో వడ్లు కాలిపోవడం బాధాకరమని తెలిపారు. ధాన్యం సేకరణలో ఆలస్యం జరగకుండా చూడాలని, వెనువెంటనే లారీలను లోడింగ్ అన్ లోడింగ్ చేసి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రం వద్దకు లారీలను పంపాలని సూచించారు. అలాగే ఆరిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి మిల్లులకు పంపించాలన్నారు. రైతులకు నష్టం జరగకుండా తూకం వేయాలని, ధాన్యం సేకరణ పూర్తయ్యేవరకు అధికారులు పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. స్పందించిన సొసైటీ సిబ్బంది వెంటనే కొనుగోలు కేంద్రం వద్దకు లారీలను పంపించారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, కుమ్మరి రాంచందర్, మాడబోయిన శేఖర్, కార్తిక్ రాజు, మిద్దె సాయి తదితరులు ఉన్నారు.

ఉత్తమ శిక్షకుడిగా అవార్డు అందుకున్న పూడూరి నరేష్

ఇంపాక్ట్ ఫౌండేషన్ సంస్థ నిర్మాత గంప నాగేశ్వరావు

నవ తెలంగాణ-మిరుదొడ్డి



మిరుదొడ్డి మండల్ మలుపల్లి గ్రామానికి చెందిన పూడూరి నరేష్ (ప్రకృతి ఎంటర్ప్రెనేరే ప్రైవేట్ లిమిటెడ్. కామారెడ్డి జిల్లా బ్రాంచ్ మేనేజర్) ఇంపాక్ట్ ఫౌండేషన్ ద్వారా ఉత్తమ శిక్షకుడిగా అవార్డు లభించింది. మల్లు పల్లి గ్రామానికి చెందిన పూడూరి నరేష్ కు ఇంపాక్ట్ ఫౌండేషన్ సంస్థ నిర్మాత గంప నాగేశ్వరావు ఆధ్వర్యంలో నిర్మించిన ట్రైన్ ది ట్రైనర్ వర్క్ షాప్‌లో నెల రోజుల పాటు తరగతులకి హాజరై పి ఎం జె ఎఫ్ ఆధ్వర్యంలో మదన్ మోహన్ (డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మెంబర్)చేతుల మీదుగా నరేష్ పూడూరి ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ ధ్రువపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు, యువతకు మంచి నైపుణ్యత అభివృద్ధి, ఒక మంచి మార్గదర్శికులుగా తీర్చి దిద్దడమే తన బాధ్యత అని నరేష్ పేర్కొన్నారు. తనకు అవకాశం కల్పించిన నల్గొండ నీలగిరి 161బ్యాచ్ ఎజీక్యూటివ్ డైరెక్టర్ నూనె సుదర్శన్, మెంటర్స్, డైరెక్టర్లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. మదు నరేష్ అవార్డు అందుకున్నందుకు మల్లుపల్లి గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

ఘనంగా శ్రీ ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం

- జల కడవలు ఊరేగింపు

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవ వేడుకలు కనుల పండుగ జరుగుతున్నాయి. కళ్యాణ మహోత్సవ వేడుకలలో భాగంగా డప్పు చప్పులతో శివసత్తుల పూనకాల మధ్య గ్రామంలోని ప్రధాన వీధులగా గుండా జల కడవలు మహిళలు నెత్తిన పెట్టుకొని పుట్ట కమ్మే కార్యక్రమం కమనీయంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రగణంలో అన్నదానం నిర్వహించడంతో పాటు కాటమయ్యకు మొక్కులు అప్పజెప్పిలందకు వెళ్ళుట అనంతరం గంగ తిప్ప కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కులస్తులు భక్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి విజయం ఖాయం

నవతెలంగాణ-గజ్వేల్



మాజీ మంత్రి హరీష్ రావు కృషితో మెదక్ ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి విజయంఖాయమని ఆ పార్టీ సీనియర్ నేత బివి రావు అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం మాజీ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి వెంకట్రామ్ రెడ్డిని గెలిపిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో ప్రజలను మోసం చేసిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ మాటల ప్రభుత్వమని చేతల ప్రభుత్వం కాదన్నారు. అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమని ఆయన చెప్పారు. అభివృద్ధి ఫలాలు కేసీఆర్ హయాంలోనే ప్రజలకు అందినట్టు ఆయన చెప్పారు.

హామీలను అమలు చేయని కాంగ్రెస్

నవతెలంగాణ-గజ్వేల్



గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కళ్యాణ్ కార్ నర్సింగారావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. గత తెలంగాణ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని ఆరు నెలల్లో అభివృద్ధి జరగలేదన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ఇందులో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామ్ రెడ్డి విజయం ఖాయమమన్నారు. కేసీఆర్, హరీష్ రావు నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన ఆయన గుర్తు చేశారు.

కాలం చెల్లిన పురుగుల మందు నిల్వలు

- పట్టించుకోని వ్యవసాయ శాఖాధికారులు
- క్షేత్రస్థాయి పర్యవేక్షణలో అధికారుల అలసత్వం

నవతెలంగాణ-బెజ్జంకి



మండలంలో వ్యవసాయ శాఖాధికారులు విధుల్లో అలసత్వం వహిస్తున్నారని స్పష్టంగా కనిపిస్తోంది. అలసత్వానికి నిదర్శనంగా మండలంలో కాలం చెల్లిన పురుగుల మందుల నిల్వలు సోమవారం దర్శనమిచ్చాయి. ఎరువుల దుకాణాల్లో పురుగుల మందుల నిల్వలను క్షేతస్థాయిలో సందర్శించి పరిశీలించడంలో మండలంలోని వ్యవసాయ శాఖాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు రైతుల్లో వెల్లువెత్తుతున్నాయి. కాలం చెల్లిన పురుగుల మందులను అరికట్టాల్సిన మండల వ్యవసాయ అధికారులు చూసీచూడట్టు వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా సంబంధిత జిల్లాధికారులు స్పందించి అరికట్టాలని పలువురు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

విత్తనాల కొనుగోల్లలో జాగ్రత్తలు పాటించాలి

- మండలంలోని రైతులకు ఏఈఓల అవగాహన సదస్సులు

నవతెలంగాణ-బెజ్జంకి



ప్రభుత్వం నుండి అనుమతుల పొందిన దుకాణాల్లోనే రైతులు విత్తనాలను కొనుగోలు చేయాలని. కొనుగోలు చేసిన విత్తనాల రసీదు, విత్తనాల ప్యాకెట్లను పంట దిగుబడి చివరాంతరం వరకు భద్రపర్చాలని మండలంలోని ఏఈఓలు సూచించారు. సోమవారం మండల పరిధిలోనిదాచారం, ముత్తన్నపేట, రేగులపల్లి, కల్లెపల్లి, బేగంపేట, లక్ష్మీపూర్ గ్రామాల్లోని రైతులకు నాణ్యమైన విత్తనాల కొనుగోళ్ళ, మోగి పురుగు ఉధృతి కట్టడి, వానకాలం పంటల సాగుకు అనువైన విత్తనాల రకాలపై ఏఈఓలు రేణుక శ్రీ, మౌనిక, రచన, భరత్ కుమార్, సాయి శంకర్ అవగాహన సదస్సులు నిర్వహించారు. అయా గ్రామాల రైతులు హజరయ్యారు.

విత్తనాలు కొనుగోలుపై జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-నంగునూరు



విత్తనాలు కొనుగోలుపై జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారులు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని మగ్దుంపూర్, మైనంపల్లి, సిద్దన్నపేట గ్రామాల్లో విత్తన కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తలపై వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లూజుగా ఉన్న సంచులలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదని, రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని, విత్తన ప్యాకెట్ బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలని, వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. ప్యాక్ చేసిన, లేబుల్ వేసిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. గడువు ముగిసిన విత్తనాలను కొనుగోలు చేయవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మీరాబాయి, సాయి వర్మ, పంచాయతీ కార్యదర్శి రవీందర్, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన అనిల్ రెడ్డి

నవతెలంగాణ-వర్గల్



గజ్వెల్ నియోజకవర్గ యూవజన కాంగ్రెస్ నాయకుడు అనిల్ రెడ్డి సోమవారం సీఎం రేవంత్ రెడ్డిని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ. పార్టీ కోసం పనిచేసిన ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, కార్యకర్తలకు ఏదైనా ఆపద వస్తే తాను వెన్నంటే ఉంటానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. వారివెంట సల్మాన్ హుస్సేన్, నందకుమార్, గోపాల్ యాదవ్, తదితరులు ఉన్నారు.

ఇంత అద్వానమా...?

- మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్‌పై సీపీఐ అసహనం
- సంబంధిత గుత్తేదారుపై చర్యలు చేపట్టాలని డిమాండ్

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రంలోని సెంట్రల్ లైటింగ్ నిర్వహణ లోపాలపై మండల సీపీఐ నాయకులు ఇంత అద్వాన్నమా అంటూ అసహనం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ నిర్వాహణలో లోపాలను మండల సీపీఐ నాయకులు సందర్శించి పరిశీలించారు. సెంట్రల్ లైటింగ్ నిర్వాహణలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయని. అలసత్వం వహిస్తున్న గుత్తేదారుపై సంబంధిత అధికారులు సత్వరమే చర్యలు చేపట్టాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజలకు ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలను త్వరితగతిన సవరించాలని లేనిపక్షంలో సంబంధిత అధికారులు గుత్తేదారుకు వత్తాసు పలికేల విధులు నిర్వర్తిస్తున్నారని భావిస్తామని సీపీఐ నాయకులు హెచ్చరించారు. నాయకులు రూపేశ్, మధు, మహేందర్, మహేశ్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణీకులకు నిత్యం నరకమే

- సమీకృత మార్కెట్ వద్ద మరమ్మతులకు సిద్ధం

నవతెలంగాణ -గజ్వేల్





గజ్వేల్ ప్రయాణికులు నిత్యం నరకం అనుభవిస్తున్నారు. బస్టాండ్, ఆర్ అండ్ బి అతిథి గృహం స్థలం పూర్తిగా సమీకృత మార్కెట్‌కు కేటాయించి నిర్మాణం చేపట్టారు. దీంతో గజ్వేల్ పట్టణంలో బస్టాండ్ లేకుండా పోవడంతో ప్రజలు ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. గత ప్రభుత్వం కొత్త బస్టాండ్ మంజూరు చేసినప్పటికీ ఆ నిర్మాణం కాస్త అర్ధాంతరంగా నిలిచిపోయింది. దీంతో బస్సులు రోడ్డెక్కాయి. ప్రయాణికుల రాకపోకలకు, ప్రజలకు, ద్విచక్ర వాహనాలకు అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఐదు కోట్ల రూపాయలతో పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలో బస్టాండ్ నిర్మిస్తే అది ఇప్పుడు ఎందుకు పనికి రాకుండా పోయింది. దీనిపై విమర్శలు రావడంతో పట్టణ నడిబొడ్డున చేపట్టిన బస్టాండ్ నిర్మాణం ప్రభుత్వం మారడంతో అర్ధాంతరంగా నిలిచిపోయింది. నిధులకొరత మూలంగా కాంట్రాక్టర్‌కు బిల్లులు రాకపోవడంతో పనులు నిలిపివేశారు. ఈ విషయంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ప్రయాణికుల ఇబ్బందులను గమనించి ఇటీవల సమీకృత మార్కెట్ వద్ద సంబంధిత శాఖ అధికారులతో చర్చించారు. బస్టాండ్ పక్కన ఉన్న సమీకృత మార్కెట్ పొడువున పార్కింగ్ స్థలంలో బస్సులను నిలుపుకునేలా మరమ్మతులు చేపట్టాలని, అందుకు కావలసిన మార్కెట్ శాఖ అధికారుల అనుమతులు తీసుకోవాలని స్థానిక మార్కెట్ శాఖ అధికారిని ఆదేశించారు. నిర్మాణంలో ఉండి నిలిచిపోయిన బస్టాండ్ నిధుల విషయంలో సైతం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పూర్తి చేసేలా చూస్తామని అధికారులకు భరోసా ఇచ్చారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణాల్లో రెండు బస్టాండ్లు నిర్మాణంలో నిలిచిపోయాయి. ఇదిలాఉండగా సమీకృత మార్కెట్లో ఉన్న ఖాళీ స్థలంలో ప్రైవేట్ వాహనాలు నిలుపుతూ పార్కింగ్ స్థలంగా మార్చేశారు. దీన్ని పూర్తిగా తొలగించి బస్సులను మార్కెట్ ఖాళీ స్థలంలో నిలిపేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తుంది.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-రాయపోల్.



మండలంలోని రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలలో 1998-1999 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము మళ్లీ 25 సంవత్సరాల తరువాత ఈ విధంగా కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇంత గొప్ప స్థాయికి రావడానికి మా గురువులే కారణమని తల్లి, తండ్రి తరువాత ఎవరైనా గురువులను గౌరవించాలన్నారు. త్రిమూర్తులు అంటే తల్లి, తండ్రి, గురువు అన్నారు. మేము గురుదక్షణ కింద వారికి ఏమిచ్చినా కాని వారి రుణం తీర్చుకోలేమని తెలిపారు. ప్రతి వ్యక్తి తన జీవితంలో కత్తిపోటు తప్పినగాని కలంపోటు తప్పదన్నారు. ఒక చిన్న అటెండర్ స్థాయి నుంచి ఐఏఎస్ దేశ అత్యున్నత పదవి అయిన ప్రధాని, రాష్ట్రపతి వరకు ఎవరైనా పాఠశాలకు వెళ్లకుండా గురువుల చేత విద్య బుద్ధులు అభ్యసించకుండా సాధించలేమన్నారు. ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని అలాంటి గొప్ప ఉపాధ్యాయులు మాకు దొరకడం ఎంతో అదృష్టమన్నారు. మాకు తల్లిదండ్రులు జన్మనిచ్చి ఈ ప్రపంచానికి పరిచయం చేస్తే మేము ఇంత గొప్ప స్థాయికి ఎదగడానికి మా గురువులే కారణమన్నారు. జీవితాంతం గురువులకు రుణపడి ఉంటామన్నారు. అలాగే గురువులు మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత మళ్లీ విద్యార్థులందరినీ కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉపాధ్యాయులకు విద్యార్థులు తమ కంటే ఉన్నత స్థాయికి ఎదిగితే దానికి మించిన గురుదక్షిణ లేదన్నారు. అనంతరం వారికి విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, 1998-1999 బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యవసాయ పొలం వద్ద చేతికందేలా విద్యుత్ వైర్లు

- ప్రమాదంలో రైతన్నలు.. పట్టించుకోని విద్యుత్ అధికారులు

నవతెలంగాణ-మిరుదొడ్డి



విద్యుత్ వైర్లు రోడ్డు పక్కనే చేతులకు అందేటట్లుగా వేలాడుతున్నాయి. ప్రతిరోజు రోడ్డుపైన తిరుగుతున్న ప్రయాణికులకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పాలవుతున్నారు. మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామంలోని పెద్ద లింగన్న గారి ముత్యాలు వ్యవసాయ పొలం వద్ద ఉన్న విద్యుత్ విద్యుత్ వైరు చేతికి అందెటట్టుగానే కనబడుతున్నాయి. ఈ విషయాన్ని విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు తెలిపినా పట్టించుకోవడం లేదు వ్యవసాయం పొలం వద్ద వరి నాట్లు వేసేటప్పుడు విద్యుత్ షాక్‌కు గురైన కూడా విద్యుత్ అధికారులు పట్టించుకోకపోవడం ఎంత వరకు సమంజసమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కనే ఉన్న ట్రాన్స్ఫర్మర్ పక్కన విద్యుత్ వైర్లు నడిచే వ్యక్తులకు చేతికి తాకేలా ఉన్నా కూడా పట్టించుకోకపోవడమేమిటని ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ వైర్ల సమస్యను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయంగా మారిన చెట్లను తొలగించాలి

నవతెలంగాణ-సిద్దిపేట



పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తున్న చెట్లను తొలగించాలని కౌన్సిలర్లు సాకి బాల లక్ష్మి ఆనంద్, ముత్యాల శ్రీదేవి బుచ్చి రెడ్డి, రియాజుద్దీన్, కొత్తపల్లి రాధ వేణుగోపాల్, అడ్డగట్ల కావేరి అంజి, మాజీ కౌన్సిలర్ వహీద్ ఖాన్, సీనియర్ నాయకులు అడ్డగట్ల శేఖర్, సిపిఎం నాయకులు చొప్పరి రవి కుమార్, సంజీవ్‌లు మున్సిపల్ అధికారులను కోరారు. చెట్ల వల్ల కరెంటు సరఫరాలో ప్రజలకు జరుగుతున్న ఇబ్బంది దృష్టిలో పెట్టుకొని, పార్టీలకు అతీతంగా సిద్దిపేట మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి, కొనొకోర్పస్, కరెంటు వైరల కింద పెట్టిన చెట్లను తొలగించాలని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు కరెంటు అంతరాయం జరగకుండా చూడాలని, ప్రజల శ్వాస కొస వ్యాధులకు కారణమవుతున్న కోనోకార్పస్ చెట్లను తొలగించాలని కోరారు. పెద్ద షాపింగ్ మాల్స్ ముందు చెట్లు తొలగించి, చిన్న వ్యాపారుల షాపులు కనబడకుండా ఉన్నా కూడా కనీసం ట్రిమ్మింగ్ చేయడానికి ఇబ్బందులు పడుతున్నారని, బడా వ్యాపారుల కొమ్ము కస్తున్న అధికారులపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ వైర్ల కింద చిన్న చెట్లను, పువ్వులను, పండ్లను ఇచ్చే చెట్లను పెంచాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ, సిద్దిపేటలో మాత్రం ఈ చెట్ల మూలంగా కరెంటు సరఫరాలో అంతరాయం జరుగుతుందన్నారు. విద్యుత్ అంతరాయం విషయాన్ని విద్యుత్ ఉద్యోగుల దృష్టికి తీసుకెళ్తే చెట్ల కొమ్మలు అనడం మూలంగానే కరెంటు సరఫరా ఆగుతున్నదని, మేము చెట్లను తొలగిస్తే మున్సిపాలిటీ వారు తమకు నోటీసులు ఇస్తున్నారని, చెట్లను తొలగిస్తే కరెంటు సరఫరాను మేము చేస్తామని చెబుతున్నారు. మున్సిపల్ అధికారులు ప్రజలకు ఇబ్బంది జరగకుండా చూడాలని కోరారు. చర్యలు తీసుకొని పక్షంలో మున్సిపల్ ఆఫీస్ ముందు నిరవధిక నిరసన ప్రజల పక్షాన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంజి రెడ్డి, కేమ్మసారం రాజేష్, కన్నా, స్వరూప, తాండ్ర నవీన్, బత్తుల పర్శరాములు, సాకి మల్లేశం, సాకి రఘు, ఏనుగుల నటరాజ్, తొంటోళ్ల మధు, మధు, దువ్వాల మధు, జువ్వన ప్రసాద్, సలీం, ముస్తక్, అర్షద్, షోహెబ్, హబీబ్, రియాజ్, యాకుబ్, సోయెల్ పాల్గొన్నారు.

ఆర్ఎంపీలు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

- డిప్యూటీ డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-దుబ్బాక



ప్రాథమిక చికిత్సాలయాల్లో ఆర్ఎంపీలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలు చేస్తే కఠిన చర్యలు తప్పవని సిద్దిపేట డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వినోద్ బాబ్జి హెచ్చరించారు. సోమవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో తుల్జా భవాని ఆర్ఎంపీ క్లీనిక్ పై పలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వీడియో పట్ల జిల్లా వైద్యాధికారి డాక్టర్ పీ.శ్రీనివాస్ ఆదేశానుసారం తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమ తనిఖీల్లో కొన్ని అల్లోపతి మందులు, ఇంజక్షన్లు, ఐవీ ఫ్లూయిడ్స్, ప్రిస్క్రిప్షన్ ప్యాడ్స్, స్టాంపులను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నామన్నారు. బాధిత పేషంట్‌తో ఫోన్‌లో మాట్లాడగా తన ఇష్ట ప్రకారమే వైద్యం చేయించుకున్నట్లు చెప్పాడన్నారు. ఆర్ఎంపీ వైద్యునికి ఫోన్ చేయగా అందుబాటులో లేరన్నారు. జిల్లా వైద్యాధికారి సూచనల మేరకు పూర్తి విచారణ చేపట్టి బాధ్యునిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో రవికుమార్, హెల్త్ అసిస్టెంట్ గణేష్, బ్రహ్మం, పలువురు పాల్గొన్నారు.

టిప్పర్ తలపై నుంచి వెళ్లి ఒకరు మృతి

నవతెలంగాణ-రాయపోల్



టిప్పర్ తలపై నుంచి వెళ్లడంతో ఒకరు మృతి చెందిన సంఘటన రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం రామేశ్వర పల్లి గ్రామానికి చెందిన పల్లె అరవింద్ (17) మెకానిక్ ఇతర కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలోని పటేల్ కుంట నుంచి వ్యవసాయ పొలాలకు జేసీబీ, టిప్పర్ల సాయంతో మట్టిని తరలిస్తున్నారు. ఈ క్రమంలో జేసీబీ మొరాయించడంతో పనులను ఆపేశారు. వడ్డేపల్లి గ్రామానికి చెందిన జెసిబి యజమాని అంకగళ్ల నర్సింలు అరవింద్‌కు ఫోన్ చేసి జెసిబి రిపేర్ చేయడానికి రప్పించాడు. అరవింద్, టిప్పర్ డ్రైవర్ అశోక్, జెసిబి యజమాని నర్సింలు ముగ్గురు కలిసి జెసిబీ రిపేరు చేశారు. రాత్రి వరకు అది పూర్తి కాకపోవడంతో రాత్రి అక్కడే ఉన్నారు. టిప్పర్ డ్రైవర్ వాహనం క్యాబిన్‌లో నిద్రించాడు. అరవింద్ టిప్పర్ ముందు నేలపై పడుకున్నాడు. ఉదయం తెల్లారేసరికి ఇది గమనించని టిప్పర్ డ్రైవర్ అశోక్ నిర్లక్ష్యంతో అజాగ్రత్తగా లారీని స్టార్ట్ చేసి ముందుకు తీసుకెళ్లాడు. అరవింద్‌పై నుంచి టిప్పర్ వాహనం వెళ్లడంతో తల ఇతర భాగాలలో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం అరవింద్‌ను గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అరవింద్ మృతి చెందాడు. టిప్పర్ డ్రైవర్ వేముల అశోక్ అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా వాహనం నడపడం వలన తన కుమారుడు అరవింద్ మృతి చెందాడని మృతుడి తండ్రి అనిల్ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్ఐ రఘుపతి తెలిపారు.

రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలి

- ఏఈఓటి ప్రణీత

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



రైతులు తమ భూముల్లో సాగు చేసే పంట కోసం నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని ఏఈఓటి ప్రణీత అన్నారు. సోమవారం హుస్నాబాద్ మండలంలోని మడద, రాములపల్లి గ్రామాలలో రైతులకు విత్తన కొనుగోలు పై అవగాహన చేశారు. రైతులు విత్తనాలు ఎక్కడ కొనుగోలు చేసిన రసీదు తీసుకోవాలని సూచించారు. పంట యొక్క దిగుబడి, పంట కాలం పూర్తయ్య వరకు రసీదు రైతు దగ్గరే భద్రపరుచుకోవాలని తెలిపారు. గ్రామాలలో తక్కువ, ఎక్కువ ధరకు అమ్మే వారి వివరాలను వ్యవసాయ అధికారులకు తెలియజేయాలన్నారు. పక్క జిల్లా లేదా ఇతర రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే అధికారులకు తెలియజేయాలని అన్నారు.

ఎమ్మెల్సీగా రాకేష్ రెడ్డి విజయం ఖాయం

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-మద్దూరు

వరంగల్, నల్లగొండ, ఖమ్మం, పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఏనుగు రాకేష్ రెడ్డి విజయం ఖాయమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు, దూల్మిట్ట, మండల కేంద్రాలలో ఎమ్మెల్సీ పోలింగ్ సరళిని నాయకులను కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందని. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పట్టభద్రులు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డి గెలిపిస్తారని ఆయన తెలిపారు. అంతకుముందు మద్దూరు మండల కేంద్రానికి చేరుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి. కారు దిగి బిజెపి నాయకులు ప్రచారం చేస్తున్న దగ్గరికి వెళ్లి బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగోని సురేష్ గౌడ్‌తో మీ పార్టీలో ఉండి వచ్చిన వ్యక్తి మా అభ్యర్థి రాకేష్ రెడ్డి అని మీరు సహకరించాలని ఎమ్మెల్యే ఆసక్తికర వ్యాఖ్యలు చేయడం కొసమెరుపు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, మద్దూరు, దూల్మిట్ట, మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమ మల్లేశం, ఎంపీటీసీలు గుజ్జుక సమ్మయ్య, బొప్ప కనకమ్మ నాగయ్య, నందన బోయిన నరసింహులు, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు వంగ భాస్కర్ రెడ్డి, చొప్పరి వరలక్ష్మి సాగర్, మాజీ జడ్పిటిసి నాచగోని పద్మ వెంకట్ గౌడ్, నాయకులు దుబ్బుడు వేణుగోపాల్ రెడ్డి, పుట్ట వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు



విత్తన కొనుగోళ్లలో రైతులు జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-జగదేవపూర్

రైతులకు విత్తన కొనుగోలు సమయములో పాటించవలసిన జాగ్రత్తలపై సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులు అవగాహన కల్పించారు.మండలంలోని కొత్తపేట, ధర్మారం, తీగుల్, తిమ్మాపురం, అనంతసాగర్, అంతాయిగూడ, తీగల్ నర్సాపూర్, పలుగుగడ్డ, మాందాపూర్, దౌలాపూర్, జగదేవపూర్ గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి యు వసంతరావు తీగుల్. అనంతసాగర్ గ్రామాలలో జరిగిన అవగాహన కార్యక్రమానికి హాజరై రైతులు విత్తనాలు కొనేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ, వేసవి దుక్కి ప్రయోజనాలు, అధిక సాంద్రతలో పత్తి, పంటల భీమా. ఇతర పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ ఒకే రకానికే ఎక్కువ డిమాండ్ చేయకుండా గత సంవత్సరం తమ గ్రామంలో మంచిగా పండిన ఐదు ఆరు రకాలను ఎంపిక చేసుకోని తీసుకోవాలన్నారు. ఒక రకానికి పరిమితమైతే వాతావరణం అనుకూలించకపోతే సరైన దిగుబడులు రావని కాబట్టి మూడు నాలుగు రకాలను ఎంచుకున్నట్లయితే దిగుబడి పెద్దగా తగ్గదని తెలిపారు. ఒకే రకానికి డిమాండ్ ఎక్కువ ఉన్నట్లయితే డీలర్లు బ్లాక్ చేసి ఎక్కువ ధరకు అమ్మే అవకాశం ఉందని అలాంటివి ఉన్నట్లయితే వెంటనే తమకు తెలియజేయాలన్నారు. రైతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటించినట్లయితే పంట రకంతో సంబంధం లేకుండా అధిక దిగుబడులు సాధించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు

- చికిత్స కోసం కరీంనగర్ ఆస్పత్రికి తరలింపు




నవతెలంగాణ-బెజ్జంకి

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలైన సంఘటన మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామ శివారులని రాజీవ్ రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు కోహెడ మండలం రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన కల్లేపల్లి లస్మయ్య(70) గాగీల్లపూర్ గ్రామ శివారులోని పెట్రోల్ బంకు వైపు తన ద్విచక్ర వాహనంపై వేళ్తున్న క్రమంలో హైదారాబాద్ నుండి వైపు వెళ్తున్న ఆర్టీసీ డికోనడంతో గాయాలైయ్యాయి. బాధితుడిని మేరుగైన వైద్య చికిత్స కోసం అంబులెన్స్ యందు కరీంనగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ-కొండపాక

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని త్రీ టౌన్ సిఐ విద్యాసాగర్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో ఉన్న ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని , టాస్క్ ఫోర్స్ బృందంతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఫర్టిలైజర్ దుకాణాల వారు కలిపి విత్తనాలు విక్రయించవద్దని విక్రయిస్తే కఠిన చర్యలు తప్పమన్నారు అదేవిధంగా ప్రతి దానికి లైసెన్సులు కలిగి ఉండాలని, బిల్ బుక్కులు మెయింటైన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విజయభాస్కర్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతకు దర్పణం వేసవి క్రీడాశిక్షణ శిబిరం

- వెగ్గళం సతీశ్ అధ్వర్యంలో దిగ్విజయంగా ఉచిత శిక్షణ శిబిరం
- పలు క్రీడల్లో క్రీడాకారుల వెలికితీత

గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసి క్రీడాకారులను అందించాలనే సంకల్పం చాల గొప్పది. అ కోణంతోనే మండల పరిధిలోని బేగంపేట ప్రభుత్వోన్నత పాఠశాలలో పీఈటీగా విధులు నిర్వర్తిస్తున్న వెగ్గళం సతీశ్ కుమార్ తనవంతుగా శాయశక్తుల కృషి చేస్తున్నాడు. మే1న ప్రభుత్వోన్నత పాఠశాలలో నిర్వహించిన వేసవికాల క్రీడా శిక్షణ శిబిరంలో పలువురి విద్యార్థులకు శిక్షణ అందించి క్రీడాకారులను వెలికితీశాడు. విద్యార్థులను రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికయ్యే విధంగా ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు పీఈటీ వెగ్గళం సతీశ్ కుమార్. వేసవి క్రీడాశిక్షణ శిబిరంలో విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దిన ఘనతపై 'నవతెలంగాణ' ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని బేగంపేట ప్రభుత్వోన్నత పాఠశాలలో జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో మే1 నుంచి నిర్వహిస్తున్న ఉచిత సాఫ్ట్ బాల్ వేసవి శిక్షణ శిబిరానికి మంచి ఆదరణ లభించింది. సుమారు 40 మంది విద్యార్థులు ఉదయం, సాయంత్రం వేళల్లో ఆసక్తి కనబర్చుతూ శిక్షణలో పాల్గొంటున్నారు. క్రీడాకారుల్లో సామర్థ్యం పెంచేందుకు రన్నింగ్, వామప్‌తో పాటు సాఫ్ట్‌బాల్ క్రీడా నైపుణ్యాలు పిచ్చింగ్, క్యాచింగ్, త్రోయింగ్, హిట్టింగ్, ఫీల్డింగ్‌పై నియమ నిబంధనలతో శిక్షణ పొందుతున్నారు. 31న వేసవి ఉచిత శిక్షణ శిబిరం ముగియనుంది.



శిక్షణ శిబిరం ఉత్సాహానిచ్చింది

రక్షిత, విద్యార్థిని బేగంపేట.

ఉచిత వేసవికాల శిక్షణ శిబిరం ఉత్సాహానిచ్చింది. సాఫ్ట్‌బాల్ ఆట అంటే చాలా ఇష్టం. నెల రోజులు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరంలో పాల్గొన్నాను. ఆటలో మెలకువలు నేర్చుకోవడం సంతోషానిచ్చింది. పీఈటీ సతీశ్ కుమారుకు కృతజ్ఞతలు.



శిక్షణతో క్రీడల్లో మెరుగుపర్చుకున్నాను

దేవిడ్, విద్యార్థి బేగంపేట

ఉచిత వేసవి క్రీడాశిక్షణ శిబిరం ఏర్పాటు చేశారనే సమాచారంతో ప్రతి రోజు కిలో మీటర్ల మేర నడుచుకుంటూ వచ్చి శిక్షణలో చేరాను. సాఫ్ట్‌బాల్ క్రీడలో మెళకువలు నేర్చుకున్నాను. శిక్షణ శిబిరం ఉత్సాహానిచ్చింది. శిక్షణ శిబిరంలో శిక్షణ అందించిన శిక్షకులకు రుణపడి ఉంటాను.



తెలియని క్రీడలో శిక్షణ పొందాను

మహిధర్ విద్యార్థి, బేగంపేట

తెలియని సాఫ్ట్ బాల్ క్రీడా శిక్షణలో పాల్గొన్నాను. శిక్షణ శిబిరంతో సాఫ్ట్ బాల్ క్రీడపై అవగాహన వచ్చింది. ముందుందు మరింతగా మెళకువలు నేర్చుకుని క్రీడలో పాల్గొంటాను.



సృజనాత్మకను వెలికితీయడమే లక్ష్యం

వెగ్గళం సతీశ్ కుమార్, పీఈటీ బేగంపేట

క్రీడలు మానసికోత్సహానికి దోహదపడుతాయి. వేసవికాల సెలవుల్లో విద్యార్థులు మానసికంగా, శారీరకంగా వృద్ధి చెందాలనే దృక్పదంతో ఉచిత వేసవికాల శిక్షణ శిబిరం నిర్వహించాము. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సాఫ్ట్‌బాల్ క్రీడల్లో మెళకువలు నేర్పించాము. రాబోయే రోజుల్లో మరికొందరు విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్ది రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యేలా కృషి చేస్తాను.

వేద విద్యార్థులకు కిరాణా సామాగ్రి అందజేత



నవతెలంగాణ సిద్దిపేట

వాసవి క్లబ్ యూత్ ఆధ్వర్యంలో అర్జున్ పుట్టినరోజు సందర్భంగా వారి తండ్రి మూడ మల్లికార్జున్ సహకారంతో వేద పాఠశాల విద్యార్థులకు కిరాణా సామాగ్రి అందించినట్లు యూత్ క్లబ్ అధ్యక్షులు అర్వపల్లి హరి కిరణ్ తెలిపారు. కిష్టా సాగర్‌లోని శృంగేరి శంకరమఠంలోని వేద పాఠశాల వేద విద్యార్థులకు కిరాణా సామాగ్రి అందించినట్లు తెలిపారు.

ఎంపీ అభ్యర్థి నీలం మధుకు వివాహ ఆహ్వానం



నవతెలంగాణ-రాయపోల్

మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌ను సోమవారం పటాన్‌చెరు ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తొప్పెట సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. మండలం మంతూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరమైన యాదగిరి కుమారుని వివాహానికి రావాలని సుధాకర్ ఆహ్వానించారు. అనంతరం ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో మండల వ్యాప్తంగా ఓటింగ్ సరళిని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పట్నం యాదగిరి, కాంగ్రెస్ నాయకులు ఈరమైన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న వైస్ చైర్మన్ దంపతులు



నవతెలంగాణ-చేర్యాల

వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా సోమవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని మొదటి పోలింగ్ కేంద్రంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి ఆయన సతీమణి సుప్రజ తమ ఓటును వినియోగించుకున్నారు..

ఓటు హక్కు వినియోగించుకున్న ఉపాధ్యాయ దంపతులు



నవతెలంగాణ-చేర్యాల

వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా సోమవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని మొదటి పోలింగ్ కేంద్రంలో ఉపాధ్యాయ దంపతులు అందె విజయ్ కుమార్,అమల క్రిసో లైట్ తమ ఓటును వినియోగించుకున్నారు.

నేటి నుంచి వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు

- ముస్తాబైన దేవాలయం




నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని మోహినిపురలో గల వెంకటేశ్వర దేవాలయ 49వ బ్రహ్మోత్సవాలు నేటి నుండి జూన్ 2 వరకు నిర్వహించడానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. 49వ బ్రహ్మోత్సవాలను ప్రారంభించడానికి చిన్న జీయర్ స్వామి రానున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. వారం రోజులపాటు జరుగు బ్రహ్మోత్సవాలకు ప్రతిరోజు ప్రత్యేకమైన పూజలను నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. 31న తిరు కళ్యాణం, ఒకటిన రథోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆలయ సిబ్బంది తెలిపారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



నవతెలంగాణ-దుబ్బాక

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని దుబ్బాక సీఐ పీ.శ్రీనివాస్ హెచ్చరించారు. సోమవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని పలు ఎరువులు, విత్తనాల దుకాణాలను ఎస్ఐ వీ.గంగరాజుతో కలిసి ఆయన తనిఖీ చేశారు. విత్తనాల ప్యాకింగ్ లను, స్టాక్ పట్టిక, రికార్డులను పరిశీలించారు. సిద్దిపేట సీపీ డాక్టర్ బీ.అనురాధ ఆదేశాల మేరకు మండలంలోని ఫర్టిలైజర్‌లను తనిఖీ చేస్తున్నామన్నారు. రైతులకు మేలు చేకూరే నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలన్నారు. ఏఈఓలు బీ.సంతోష్ కుమార్, హరీష్ కుమార్, పలువురు ఉన్నారు.

తీన్మార్ మల్లన్న విజయం ఖాయం

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొమ్మూరి రాకేష్ రెడ్డి



నవతెలంగాణ-మద్దూరు

వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తీన్మార్ మల్లన్న విజయం ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొమ్మూరి రాకేష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు, దూల్మిట్ట, మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ పట్టభద్రుల పోలింగ్ సరళిని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలిపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, జిల్లా నాయకులు కామిడీ జీవన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేక మల్లేశం, కోలా సాయిలు, యూత్ కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ అధ్యక్షుడు చెట్యాకరి కమలాకర్ యాదవ్, మండల ఉపాధ్యక్షుడు ముస్త్యాల మనోహర్, మండల ప్రధాన కార్యదర్శి ఊట్ల శ్రీధర్ రెడ్డి, మాజీ జెడ్పిటీసి దాసరి కళావతి ,నాయకులు తాజ్ మహమ్మద్, కనక చంద్రం, బూరుగు రాజు, పసి మహమ్మద్, నవీద్, తదితరులు పాల్గొన్నారు

వనం ద్వారానే వర్షాలు



నవతెలంగాణ-గజ్వేల్

మొక్కలు పెంపకంతో పాటు నాటడం ద్వారానే వర్షాలు బాగా కురుస్తాయని దీని ద్వారా ప్రయోజనాలు ఉంటాయని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని పలు నర్సరీలను ఆయన పరిశీలించారు. వర్షాకాలంలో నాటే మొక్కలను ఇంటింటికి పంచే మొక్కలను ఆయన పరిశీలించారు. అదేవిధంగా రహదారుల వెంబడి మొక్కలు నాటాలని ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయాలన్నారు. ప్రతి ఇంటిలో మొక్కలు నాటినట్లయితే ఆ ఇల్లు ఆకుపచ్చగా కనిపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీధర్ తదితరులు ఉన్నారు.

10 వరకు ద్వి భాష ముద్రణ పుస్తకాలు

- అందుబాటులో 65 శాతం పుస్తకాలు
- 4,77,450 నోట్ బుక్స్ పంపిణీ కి సిద్ధం
- పాఠశాలలు తెరవగానే పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ- సిద్దిపేట

ఈసారి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం ఒకటి నుండి పదవ తరగతి వరకు తెలుగు ఇంగ్లీష్ భాషలలో ముద్రించిన పుస్తకాలను జిల్లా విద్యాశాఖ అధికారులు అందించడానికి సిద్ధమయ్యారు. గతంలో 9వ తరగతి వరకు మాత్రమే ద్విభాష ముద్రణ పుస్తకాలు ఉండేవి. ప్రస్తుతం పదవ తరగతి విద్యార్థులకు కూడా తెలుగు, ఇంగ్లీష్ లలో ముద్రించిన పుస్తకాలు అందిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని రకాల ప్రభుత్వ, కేజీబీవీ, గురుకుల పాఠశాలలో 92,280 మంది విద్యార్థులు 1 నుండి ఇంటర్ వరకు చదువుతున్నారు. వీరందరికీ 5,34,000 పుస్తకాలు అవసరం అవుతాయి. కాగా ఇప్పటివరకు 3,47,100 పుస్తకాలు 65 శాతం జిల్లా కేంద్రానికి చేరుకున్నాయి. వీటిని జిల్లా అధికారులు వివిధ మండలాలకు అక్కడ ఉన్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పుస్తకాలను పంపిణీ చేశారు.

నోట్ బుక్స్ పంపిణీకి సిద్ధం

జిల్లావ్యాప్తంగా 6 నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్‌తో పాటు నోట్ బుక్స్‌ను కూడా ప్రభుత్వం అందిస్తున్నది. అందుకు అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా విద్యాశాఖ అధికారులు నోట్ బుక్స్‌ను తెప్పించారు. 92,280 మంది విద్యార్థులకు 4,77,450 నోట్ బుక్స్‌ను పంపిణీ చేయనున్నారు. తరగతుల వారిగా 6,7 తరగతుల విద్యార్థులకు 6 బుక్స్, 8 తరగతికి 7, 9, 10 తరగతి విద్యార్థులకు 14, ఇంటర్ విద్యార్థులకు 12 నోట్ బుక్స్ అందించనున్నారు. పూర్తిస్థాయిలో నోట్ బుక్స్ వచ్చాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు. పాఠశాలలు ప్రారంభం కాగానే విద్యార్థులకు టెస్ట్ బుక్స్ తో పాటు నోటు పుస్తకాలు అందించడానికి జిల్లా విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు.

ఆర్ఎంపీ డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-దుబ్బాక

చర్మ వ్యాధిని నయం చేస్తానని చెప్పి ఓ స్వర్ణకారుని ప్రాణం మీదికి తెచ్చిన ఆర్ఎంపీ డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని,ఆ డాక్టర్ ఇచ్చిన మందుల్ని ల్యాబ్‌కు పంపించి పరిశోధన చేయాలని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీ.భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని సీపీఐఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పురపాలిక పరిధిలోని లచ్చపేటలో తుల్జా భవాని పేరిట క్లీనిక్‌ను నిర్వహిస్తున్న ఆర్ఎంపీ డాక్టర్ అరుణ్ ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా క్లీనిక్ నడుపుతున్నాడని విమర్శించారు. అనారోగ్య సమస్యతో ఆ డాక్టర్ వద్దకు వెళ్లగా అతను ఇచ్చిన మందులతోనే ఆరోగ్యం వికటించి ఓ స్వర్ణకారుడు అనారోగ్యానికి గురయ్యాడని ఆరోపించారు. బాధిత స్వర్ణకారుని ఆరోగ్యం బాగుపడే వరకు ఆర్ఎంపీ డాక్టర్ అరుణ్ సంపూర్ణ బాధ్యత వహించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లా వైద్యాధికారులు తరచూ తనిఖీలను నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా నడిపిస్తున్న ఆసుపత్రులు, మెడికల్ షాపులని సీజ్ చేసి వాటిని నిర్వహిస్తున్న డాక్టర్లు, యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్యాన్ని బలోపేతం చేసేలా వైద్య సిబ్బందిని, మందులను ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎల్లవేళలా అందుబాటులో ఉంచేలా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సీపీఐ(ఎం) దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్, పార్టీ నాయకులు బత్తుల రాజు, మెరుగు రాజు, లక్ష్మీ నరసయ్య, పలువురు ఉన్నారు.



విత్తనాల కొనుగోళ్లలో జాగ్రత్తలు తప్పనిసరి

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత ఆధ్వర్యంలో సోమవారం విత్తన కొనుగోళ్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసే షాప్ తప్పనిసరిగా లైసెన్సు కలిగినదై ఉండాలన్నారు. కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా విత్తనాలకు సంబంధించిన రసీదు తీసుకోవాలని, దానిపై విత్తన రకం పేరు, లాట్ నెంబర్ వంటి వివరాలు కూడా రాయించుకోవాలని తెలియజేశారు. అంతేకాకుండా పంట కాలం పూర్తయ్యే వరకు ఆ రసీదును జాగ్రత్తగా కాపాడాలన్నారు. అంతేకాకుండా ఎలాంటి రసీదులు లేకుండా, తక్కువ ధరలో విత్తనాలు ఇస్తే కొనుగోలు చేయరాదని, దానివల్ల పంట నష్టం జరిగే అవకాశం ఉంటుందని శ్రీలత తెలిపారు. ఎవరైనా ఇలాంటి విత్తనాలు అమ్మితే వెంటనే సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నిర్మల, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటస్వామి,గ్రామ రైతులు పాల్గొన్నారు.



షాపింగ్ మాల్ నుంచి ఆరు లక్షలు చోరీ

- సంఘటన స్థలాన్ని సందర్శించిన ఏసీపీ మధు

నవతెలంగాణ-నంగునూరు

షాపింగ్ మాల్ నుంచి ఆరు లక్షల రూపాయల నగదును గుర్తు తెలియని వ్యక్తులు దోచుకెళ్లారు. రాజగోపాల్ పేట ఎస్సై యు.భాస్కర్ రెడ్డి కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. నంగునూరు మండల కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు వెనుక వైపు నుంచి రేకు తొలగించి పీ.మార్ట్ షాపింగ్ మాల్ లోకి వచ్చారు. రేకుల పక్కకు ఉన్న సీసీ కెమెరాలో పడకుండా జాగ్రత్త పడ్డాడు. బీరువాలోని ఆరు లక్షలకు పైగా నగదును దోచుకెళ్లారని పి. మార్ట్ నిర్వాహకులు సోమవారం ఉదయం గ్రహించి పోలీసులకు సమాచారం అందించారు. సిద్దిపేట ఏసీపీ జి. మధు, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, రాజగోపాల్ పేట ఎస్సై భాస్కర్ రెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించారు. క్లూస్ టీం ద్వారా వివరాలు సేకరించారు.షాప్ నిర్వాహకుడు చామంతుల నరేశ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.



శంకర్‌కు మెగా ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో నంది పురస్కారం

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త వేల్పుల శంకర్‌కు ఆదివారం హైద్రాబాద్‌లోని బిర్లా భాస్కర ఆడిటోరియంలో మెగా ఎంటర్ ప్రైజెస్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించి, నంది పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కరోనా సమయంలో తన ద్విచక్ర వాహనంపై ప్లెక్సిలు ఏర్పాటు చేసి పలు గ్రామాలలో అవగాహన కల్పించడం పట్ల ఈ పురస్కారాన్ని అందించినట్లు తెలిపారు. అలాగే పలు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మాస్కులు, శానిటైజర్లు, స్టాండ్‌లు ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డు రావడం పట్ల బాధ్యత మరింత రెట్టింపుగా పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విశాల శ్రావణ్‌రెడ్డి, శిశు సంక్షేమ శాఖ మెంబర్ రవి శివతేజ, అనుప్రసాద్, భాస్కర్, కిరణ్, మధుబాబు, రుద్ర శ్రీనివాస్, శశి, ప్రణయ్‌కుమార్, మ్యూజిక్ డైరెక్టర్ గాయకులు కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



జూన్ 6 లోగా యూనిఫార్మ్స్ తయారీ పూర్తి చేయాలి

- డీఈఓ శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక

వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే జూన్ 6 లోగా విద్యార్థుల యూనిఫార్మ్స్ తయారీ ప్రక్రియను పూర్తి చేయాలని సిద్దిపేట జిల్లా విద్యాధికారి ఈ.శ్రీనివాస్ రెడ్డి సూచించారు. సోమవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేటలో మండల పరిధిలోని ఆకారం, గోసాన్ పల్లి గ్రామాల్లో మెప్మా ఐకేపీ మహిళా సంఘ సమాఖ్యల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏకరూప (యూనిఫార్మ్) దుస్తుల తయారీని డీఈవో పరిశీలించి పలు సూచనలు చేశారు.అంతకుముందు మండల వనరుల కేంద్రంలో విద్యార్థులకు పంపిణీ చేసేందుకు వచ్చిన పాఠ్యపుస్తకాలను ఆయన పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడారు. వచ్చే విద్యా సంవత్సరానికిగాను జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 82,117 మంది విద్యార్థులకు వచ్చేనెల జూన్‌లో పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి ఒక జత ఏకరూప దుస్తుల్ని అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. దుస్తుల తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు.ఆయన వెంట ఐకేపీ ఇన్చార్జ్ ఏపీఎం నర్సింలు,మెప్మా సీవో రేణుక,సీఆర్పీ నవీన్, పలువురున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న కండక్టర్



నవతెలంగాణ-చేర్యాల

వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా సోమవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని మొదటి పోలింగ్ కేంద్రంలో జనగామ ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన వీర బత్తిని సత్యనారాయణ తమ ఓటును వినియోగించుకున్నారు.

ప్రజ్ఞాపూర్ హనుమాన్ బృందానికి ముత్యాల తలంబ్రాలు అందజేత


- 100 మందికి అందించిన సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ప్రజ్ఞాపూర్‌లోని హనుమాన్ భక్త బృందానికి భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలను రామకోటి రామరాజు అందజేశారు. సోమవారం ప్రజ్ఞాపూర్ పార్తివేశ్వర స్వామి దేవాలయంలో వద్ద 100మంది భక్తులకు శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు తలంబ్రాల విశిష్టత తెలియజేసి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాశ్వతమైనది చివరికి తోడుండేది రామ నామం ఒక్కటే అన్నాడు. భగవన్నామ స్మరణ వల్లనే మనిషికి మనశాంతి కలుగుతుందన్నారు. భగవంతునికి మించిన సేవ మరొక్కటి లేదన్నారు. ప్రతి ఒక్కరికి భద్రాచల ముత్యాల తలంబ్రాలను అందజేస్తామన్నారు. రామకోటి సంస్థ సేవను గుర్తించి భద్రాచల దేవస్థానం ఇచ్చిన ముత్యాల తలంబ్రాలను లక్షల మంది భక్తులకు అందజేయాలన్నదే సంస్థ లక్ష్యం అన్నారు. రామకోటి రామరాజు నిర్విరామంగా చేస్తున్న ఆధ్యాత్మిక సేవలకు గాను హనుమాన్ భక్త బృందం ఘనంగా సన్మానించిందని సంతోషం వ్యక్తం చేశారు. హనుమాన్ భక్తులు దీక్ష సమయంలో రామకోటి రాయడం చేయడం వల్ల ఎంత పుణ్యం దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మెతుకు నర్సింలు, నాగపురి రమేష్, కురుమ ఐలయ్య, వడ్డేపల్లి లక్ష్మన్, పుట్ట కనకయ్య, చెక్కల రమేష్, హనుమాన్ భక్త బృందం సభ్యులు 100 మంది పాల్గొన్నారు.


ఏకగ్రీవంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ మండలం దాతర్ పల్లి గ్రామ ప్రాథమిక మత్స్య పారిశ్రమికుల సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. సోమవారం గ్రామంలో మత్స్యశాఖ ఎన్నికలు నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా శాఖ అధ్యక్షులుగా తలారి సత్యనారాయణ,ఉపాధ్యక్షులుగా యాట బాలమల్లు, కార్యదర్శిగా తలారి సత్యనారాయణ, డైరెక్టర్లుగా యాట వేణు కుమార్, తలారి స్వామి, బాండ్ల శ్రీనివాస్, తలారి శ్రీనివాస్, తలారి ఆంజనేయులు, తలారి సత్యనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు తలారి సత్యనారాయణ మాట్లాడుతూ మత్స్యశాఖ సంఘం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. కమిటీలు ఏర్పాటు చేసుకొని శాఖ బలోపేతానికి కార్యచరణ చేసుకుంటామన్నారు. ముదిరాజులకు కీలక పదవులు రాబోయే రోజులు దరి చేరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో పాడి ఆవు మృతి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల పరిధిలోని కడవేరుగు గ్రామానికి చెందిన జంగ లావణ్య అనే మహిళ రైతుకు చెందిన పాడి ఆవు సోమవారం బోరుమోటర్ స్టార్టర్ వద్ద సర్వీస్ వైరు తగిలి మృతి చెందింది. సుమారు రూ.1.50 లక్షల విలువ ఉంటుంద,ని ప్రభుత్వం స్పందించి రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని ఆ గ్రామ రైతులు కోరుతున్నారు.